ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 22 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 28
Wednesday 22 April 2026 | Vol.No 28 Issue No .28
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

- కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



ఖమ్మం,ఏప్రిల్ 21 భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి

మిగతా 2లో..

# అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరు

- పదేళ్లలో అబద్దాలతోనే పాలన చేశారు
- బిఆర్ఎస్‌లో ఇప్పుడు పంపకాల పంచాయితీ
- రబీ ధాన్యంసేకరణపై అధికారులతో కోమటిరెడ్డి సమీక్ష



నల్గొండ,ఏప్రిల్21 : అబద్దాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు. కేసీఆర్ గతంలో దళితుడిని సీఎం చేస్తాం.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేండ్లలో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అబద్దాలు చెప్పి మోసం చేయడం కెసిఆర్ నైజం అని మంత్రి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో విచ్ఛిన్నమైందని.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో పంపకాల కోసం అధిపత్య పోరు జరుగుతుందన్నారు. ఫ్యామిలీ టెన్షన్స్‌తో కేసీఆర్ ఫ్రస్టేషన్లో ఉన్నారని.. అందుకే జగిత్యాల సభలో నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. కేసీఆర్ ఫస్ట్ ఆయన ఇల్లు చక్కదిద్దుకోవాలని ఆ తర్వాత పార్టీ పునర్నిర్మాణం గురించి ఆలోచించాలని సూచించారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ లీడర్ బీఆర్ఎస్ పార్టీలో

మిగతా 2లో..

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

- నార్వే బృందంతో మంత్రి శ్రీధర బాబు



హైదరాబాద్,ఏప్రిల్ 21 : తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లక్లైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలిసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



మిగతా 2లో..

## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేదని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే



చెన్నై,ఏప్రిల్ 21 : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే-భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే

మిగతా 2లో..

# సమ్మె ఆలోచన విరమించండి

- చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి
- విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ



హైదరాబాద్,ఏప్రిల్21 : టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము

మిగతా 2లో..

## ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

- కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
- హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
- కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు
- కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్21 : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు.

మిగతా 2లో..



## రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

- జమిలి ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుందనే భయం రేవంత్ కు పట్టుకుంది
- డీలిమిటేషన్ బిల్లను అడ్డుకుని దక్షిణాదికి అన్యాయం చేసింది రేవంత్, స్టాలినే
- మహిళా బిల్లును అడ్డుకుని కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ తప్పు చేశాయి
- ఆ పార్టీల ద్రుష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంక, డింపుల్, కనిమొళి మాత్రమే
- రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

మిగతా 2లో..

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

- రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్21 : తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల

మిగతా 2లో..

## సింగపూర్ చేరుకున్న ఎపి మంత్రుల బృందం

- సుపరిపాలన, ఆధునిక పాలనపై అధ్యయనం
- వారం పాటు సింగపూర్‌లో మంత్రుల పర్యటన



అమరావతి,ఏప్రిల్ 21 :ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకుంది. ఈ నెల 27వ తేదీ వరకు మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. మంత్రుల సింగపూర్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిన విషయం విదితమే..

మిగతా 2లో..

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి
- ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్



అమరావతి,ఏప్రిల్ 21 : గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం

మిగతా 2లో..

# తమిళ భవిష్యత్ కోసం ఎన్‌డిఎకు ఓటేయండి

- పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి
- మోడీ నేతృత్వంలో దేశానికి సమర్ధ నాయకత్వం
- ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం




చెన్నై,ఏప్రిల్21:తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి

మిగతా 2లో..

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్ధలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

## సింగపూర్ చేరుకున్న ఎపి మంత్రుల బృందం

సుపరిపాలన, ఆధునిక పరిపాలనా విధానాలు, ఉత్తమ పాలనా పద్ధతులు అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం వెల్లడించింది. సింగపూర్‌లో అమలవుతున్న సమర్థవంతమైన పాలనా నమూనాలను పరిశీలించి, వాటిని రాష్ట్ర అభివృద్ధికి అన్వయించుకునే దిశగా ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్ పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం సింగపూర్ చేరుకున్న మంత్రుల బృందానికి అక్కడి తెలుగు సంఘం ఘన స్వాగతం పలికింది. స్థానిక తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు వారిని ఆత్మీయంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. అలాగే సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రూపొందిన సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ (అవగాహన ఒప్పందం కింద శిక్షణ కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర పరిపాలనలో కొత్త మార్పులు, ఆధునిక విధానాల అమలు దిశగా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని మాజీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హైదరాబాద్,ఏప్రిల్ 21 :ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్ళైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్‌ల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

## సమ్మె ఆలోచన విరమించండి

అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## విజయవాడలో మున్సిపల్ వర్కర్స్ ధర్నా

విజయవాడ,ఏప్రిల్ 21 : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పని బంద్ చేసి మున్సిపల్ కార్మికులందరూ విజయవాడ అలంకారీ సెంటర్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు టి.ప్రవీణ్ అధ్యక్షత వహించారు. సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికులకు మార్చి నెల జీతం ఇవ్వకపోగా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ కు రూ. 76 లక్షలు ఇచ్చారని అన్నారు. రోడ్డు ఊడ్చే మున్సిపల్ కార్మికులకు జీతాలు వేయడానికి చేతులు రాలేదని మండిపడ్డారు. కార్మికులు పస్తులు పడుకుంటే ప్రభుత్వం పండగ చేసుకుంటుందని, అందుకనే రాబోయే కాలంలో కార్మికులకు జీతాలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# అబద్దాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరు

చేరడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. 2039 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. ఈ క్రమంలో కెసిఆర్ ప్రసంగంపై మంత్రి దుయ్యబట్టారు. తెల్లారితే కొందరు నా చావు కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. నా చావు కోరుకుంటున్నారని కేసీఆర్ అనడం సరికాదని.. మేమెప్పుడు ఆయన చావుని కోరుకోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులే సీఎం రేవంత్ రెడ్డిని ఇష్టానురంగా ఏకవచనంతో మాట్లాడుతున్నారని.. జనం మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఉక్రోషంతో ఊగిపోతున్నారని విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని.. చివరకు ఔటర్ రింగ్ రోడ్డుని కూడా అమ్మేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటి దీన స్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు నినాదాలు చేశారు..? పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకా.. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా.. ఎందుకు రేవంత్ ప్రభుత్వం పోవాలని ప్రశ్నించారు. ఇకపోతే రబీ ధాన్యం సేకరణపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు ఇవ్వాలని.. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని పేర్కొన్నారు. ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ లారీలు పంపాలి. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలి. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం. కేసీఆర్, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డితినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నాం. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి.. ఒకేసారి బంగారు తెలంగాణ చేయాలంటే సాధ్యమేనా.. అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల కుంభకోణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించాం. నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని మంత్రి తెలిపారు.

# తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరపున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

# రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 21.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలని తాపత్రయపడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అందులో బాగంగానే డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జమిలి ఎన్నికలొస్తే తెలంగాణలోనూ బీజేపీ విజయం తథ్యమని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ఈరోజు కరీంనగర్ లో మీడియాతో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుపై బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డారు. ఏమన్నారంటే.డీలిమిటేషన్,మహిళా రిజర్వేషన్ బిల్లులను అడ్డుకుని ఏదో గొప్ప పని చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు ప్రజలంతా రేవంత్ ను చీదరించుకుంటున్నారనే సంగతి మర్చిపోయారు.కనీసం ఇంటెలిజెన్స్ నుండి సమాచారం తెప్పించుకుంటే బాగుండేది.ఇవేవీ లేకుండా రాహుల్ గాంధీ స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చోవాలని తాపత్రయపడుతున్నారు. ఎందుకంటే రాహుల్ గాంధీని ప్రజలు లీడర్ గా అంగీకరించడం లేదు. ఆ స్థానంలోకి రావాలని తహతహలాడుతున్నారు.మహిళా బిల్లును అడ్డుకుని రేవంత్ రెడ్డి, స్టాలిన్ సహా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయి.కాంగ్రెస్,ఎస్పీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీల దృష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంకగాంధీ, డింపుల్ యాదవ్, కనిమొళి,సుప్రియా సూలే మాత్రమే వాళ్లకు పదవులు,సీట్లు ఇస్తే మహిళలందరికీ న్యాయం జరిగినట్లేనని అనుకుంటున్నారు. అందుకే సాధారణ మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తానంటే అడ్డుకోవడం లేదు.ఎందుకంటే సాధారణ మహిళలకు చట్టసభల్లోకి వస్తే.వారసత్వ కుటుంబ పార్టీల పునాదులు కదిలిపోతాయనే భయం పట్టుకుంది.అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారు. దేశంలో 52 కోట్ల జనాభా ఉన్నప్పుడు 543 పార్లమెంట్ సీట్లు ఉండాలని నిర్ణయించారు.నేటికీ అదే కొనసాగుతోంది. దేశ జనాబా 140 కోట్లు దాటిన నేపథ్యంలో ఎంపీ సీట్ల సంఖ్యను 816 ఎంపీ సీట్లు చేయాలని మోదీ నిర్ణయించారు. జనాభా లెక్కలతో సీట్లు కేటాయిస్తే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మోదీ గ్రహించి ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచి ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని బిల్లును పెట్టారు. దీంతోపాటు అస్తవ్యస్తంగా ఉన్న పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలకు క్రమబద్ధీకరించాలని నిర్ణయించి పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు పెడితే.అడ్డుకుని రేవంత్, స్టాలిన్ సహా కుటుంబ పార్టీలు దక్షిణాదికి తీరని అన్యాయం చేశారు.పార్లమెంట్ లో గంట సేపు సమయమిస్తే.ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతామని అమిత్ షా చెప్పారు. తద్వారా దక్షిణాదికి న్యాయం చేస్తామని చెబితే... అడ్డుకున్నది ఎవరు కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ పార్టీలే కదా....

### ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు.

మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు.


కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

# తమిళ భవిష్యత్ కోసం ఎన్‌డిఎకు ఓటేయండి

చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఏ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలకు లెక్కల ప్రకారం సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవానికి సీట్లు పెరుగుతాయి. బిల్లులో స్పష్టంగా సీట్ల పెంపు గురించి పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లు ఉండగా.. 59కి పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయి. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. సమతుల్యమైన ఫార్ములాతోనే సీట్ల పునర్విభజన జరుగుతుంది. కానీ ప్రస్తుత జనగణన ఆధారంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉంది. ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. పర్ క్యాపిటా ఆదాయం గణనీయంగా పెరిగింది. నేను కూడా ద్రవిడ వ్యక్తినే. దక్షిణాది అభివృద్ధి పట్ల నాకు ప్రత్యేక దృష్టి ఉంది. ??ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడర్ మోదీ. ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేకే మద్దతు తెలుపుదాం' అని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు.

## నూర్జన్ పేట 'విద్యా కుసుమం' బాణోత్ హుస్సేన్

పెన్ పహాడ్, ఏప్రిల్ 21 ( విజన్ ఆంధ్ర ) : సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం నూర్జన్ పేట గ్రామానికి చెందిన బాణోత్ హుస్సేన్ విద్యా రంగంలో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారు. ప్రతిష్టాత్మక సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, గౌరవప్రదమైన డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రూపామ్ జైన్ పర్యవేక్షణలో సాగించిన ఈ పరిశోధన సఫలీకృతమై, వర్సిటీ అధికారుల చేతుల మీదుగా ఆయన ఈ పట్టాను స్వీకరించారు. ఒక సామాన్య గ్రామం నుండి వచ్చి, సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ వంటి మహోన్నత వేదికపై పీజీ, పీహెచ్‌డీ సాధించడం తనకెంతో



గర్వకారణమని హుస్సేన్ ఈ సందర్భంగా ఉద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలకు నిరంతరం తోడ్పడిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్‌లో కౌన్సలర్‌గా, ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న హుస్సేన్, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. ఈ అద్భుత విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించి, నూర్జన్ పేట గర్వించదగ్గ బిడ్డ అంటూ కొనియాడారు. హుస్సేన్ సాధించిన ఈ విజయం గ్రామంలోని ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది

# సంపాదకీయం

## వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !


భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకలు దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప– అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

## ఆర్ కే నాయుడు ను వరించిన కాంగ్రెస్ పార్టీ డి సీ సీ కార్యదర్శి పదవి

### డి సి సి కార్యదర్శి పదవి (అన్నయ్య) బొడ్డు కృష్ణయ్య కు అంకితం

### టీ పీ సీ సీ పెద్దలకు వైరా ఎమ్మెల్యే సాబ్ రామదాసు (అన్న)కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆర్ కే నాయుడు.

### ఆర్కే గుండెల నిండా కాంగ్రెస్ జెండా అంటూ హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు




జూలూరుపాడు ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీ కి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు వచ్చింది అంటూ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు . బేతాళపాడు గ్రామ నివాసి గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు) ను ఏ ఐ సీ సీ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లాల వారీగా డి సి సి కార్యదర్శి (సెక్రెటరీ ) పదవుల నియామకం కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీ సీ సీ అధ్యక్షులు లేడీ టైగర్ తోట దేవి ప్రసన్న తో కలిసి పనిచేయుట కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా మన జూలూరుపాడు ఓబీసీ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు )కు అవకాశం దక్కింది. పార్టీ లో మంచి ఆదరణ పొందిన ఆర్ కె నాయుడు కు డీ సీ సీ లో చోటు దక్కడం హర్షించదగ్గ విషయంగా మండల ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు . ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన అవకాశం కాదు అని దీని వెనకాల 10 సంవత్సరాల కష్టం ఉంది. అని గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ మనసులో మాటను ప్రజల ముందు ఉంచారు . ముందు నుంచి ఆర్కే కు కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం ఆప్యాయత ఉండేది పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ పార్టీకి రామకృష్ణ కు ఉన్న ప్రత్యేక అనుబంధం ఏర్పాటు చేసింది . బేతాళపాడు గ్రామ సీనియర్ నాయకులు జూలూరుపాడు మాజీ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య ప్రత్యేక కారణం అని చెప్తున్నా ఆర్కే నాయుడు తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు వివరణ ఇస్తున్నారు. రామకృష్ణ ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీకి పరిచయమైన వ్యక్తి పార్టీ లో ఆదరణ పొందిన ఆర్ కే నాయుడు ఆ ప్రయాణంలో అలుపెరగని పోరాట కష్టానికి ఫలితమే నేటి డీ సీ సీ సెక్రటరీ పదవి నియామకం. 10 సంవత్సరాలు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా సరే నిలవ బడి అధికార పార్టీ తో కలబడి ఎన్నో అవమానాలను కష్టాల కు ఓర్చుకొని లేచి పోరాడిన తీరును చూసిన వైరా నియోజకవర్గ శాసన సభ్యులు గుర్తించిన విధానం రాష్ట్ర కమిటీ సెక్రటరీ పదవి నియామకానికి ఫలితం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆర్ కే నాయుడు ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి పరిస్థితులు ఎలా ఉన్నా తన కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి రూపంలో వాడ బడాలి ఆలోచించి పార్టీ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రజాభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి . తన కష్టం తో పాటు అవకాశాలను అంది పుచ్చుకున్న వ్యక్తి ఆర్కే నాయుడు అంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి (సెక్రటరీ) పదవి నియామకం పై మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్

### గుండి గోపాలరావుపేటలో సీనియర్ మెంటర్ బ్రాంచ్ ప్రారంభం




కరీంనగర్(విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 21. మండలంలోని గుండి గోపాల్ రావు పేటలో సీనియర్ మెంటర్ పంజాల శ్రవణ్ గౌడ్ టాటా ఎఐజీ నూతన బ్రాంచిని టాటా ఏఐజి జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, రీజనల్ మేనేజర్ వివేకానంద, సీనియర్ ఏరియా మేనేజర్ టేకుర్తి సంధ్య, ఏరియా మేనేజర్ దావూ శేఖర్, సీనియర్ ఛానల్ సేల్స్ మేనేజర్ కరబూజ సతీష్ లు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో సీనియర్ మెంటల్ బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజల అవసరాల దృష్టా దూర ప్రాంతం వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయదలుచుకున్నాము అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తూందని తెలిపారు. ఈరోజుల్లో ఆరోగ్య బీమా అనేది తప్పనిసరిగా మారిందని కరోనా తర్వాత అవగాహన పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ఆసుపత్రి ఖర్చుల నుండి రక్షణ కొరకు ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా అనేది తప్పనిసరి అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు మా కంపెనీ ఉపాధి కలిగిస్తూ, ఎన్నో కుటుంబాలకు ఆరోగ్య భీమాను అందిస్తూ మా సలహాదారులు వారి ఆర్థిక రక్షణకు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చిన పంజాల శ్రవణ్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంజాల శేఖర్, మెంటర్లు గర్వంద మధుకర్, పైండ్ల శ్రీనివాస్, బీమా సలహాదారులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిపో నందు గేట్ మీటింగ్



ఖమ్మం, ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర) ఖమ్మం ఆర్టీసీ డిపో ముందు గేటు మీటింగ్లో ఖమ్మం రీజియన్ జెఎసి చైర్మన్ పిల్లి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో పెట్టినటువంటి అంశాలను అమలు పరచాలని పే స్కేలును అమలు పరచాలని, ప్రభుత్వంలో ఆర్టీసీ నీ వీలినం చేయాలని, యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ కి అప్పజెప్పాలని, బెడ్ విన్నర్ స్కీం లను రెగ్యులర్ ప్రతిపాదికన నిర్వహించాలని, పెండింగు ఏరియస్ బకాయిలను వెంటనే ఇవ్వాలని ,,,

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.... వివిధ 32 అంశాలపై జేఏసీ పెట్టిన డిమాండ్లను అమలు పరచాలని ఈరోజు గేటు మీటింగ్ లో సమ్మెకు సిద్ధం చేయుటకు కార్మికులను చైతన్యం చేయడం జరిగినది.. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జేఏసీ నాయకులు పిల్లి రమేష్ గారు, చావ రమేష్, దానయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, భవాని, మల్లికాంబ, గోవిందమ్మ, సుజాత యాదగిరి, నాగేశ్వరరావు తదితర కార్మిక నాయకులు ,కార్మికులు పాల్గొనడం జరిగింది.... ప్రతి ఒక్కరూ కూడా సమ్మెకు సిద్ధమంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది....

## ఎంపిటీసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

### – మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు
### –మహిళా బిల్లు విషయం లో బీజేపీ చేసిన కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
### – డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 21)ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.సంగారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ , మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాల ను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తి ని ప్రజల్లోకి తీసుకెళ్ళా ల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్ద న్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు.లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతంగా అమలవుతోందన్నారు . నలబై ఆరు లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టామని, దేశం లో ఎక్కడా లేనివిధంగా దిజిటల్ హెల్త్ కార్డ్ లు అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో మరో 50 పడకలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల లో భవిషత్తు లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్ గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు , లోపాల పై చర్చించుకోవాలి అన్నారు. వచ్చే ఎంపీ టీ సి , జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయం లో చర్చ జరగాలన్నారు. మూడేళ్ల కు పైగా మండలస్థాయి లో పనిచేసిన వారికి, జిల్లా స్థాయి లో పదవులు ఇచ్చి, వారి స్థానం లో మండలం లో కొత్తవారిని నియమించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీ కి నష్ట జరుగుతుందన్నారు.మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లు ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయం లో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉం డాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం తో పని చేయా లని పిలుపునిచ్చారు.నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రం లో జరిగిన కుల గణన ఆధారంగా వచ్చే ఎన్నికల్లో అన్ని కులాల కు సమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ సునీతా పాటిల్, పిసీసి ప్రధాన కార్యదర్శులు తోపాజి అనంత్ కిషన్, చిన్నా ముదిరాజ్, నాయకులు శశికళా యాదవ్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారయణ, కోహీర్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎస్బిఐ ఏసీబీ బ్రాంచ్ లో భారీ మోసం

### నలుగురు నిందితులను అరెస్టు పోలీసులు
### వీరి వద్ద నుండి రూ.2 కోట్ల 42 లక్షల,10 వేలు నగదు,6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు,ల్యాప్‌టాప్ స్వాధీనం
### వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్




నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్ర)దేవరకొండ పట్టణ పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏసీబీ బ్రాంచ్ లో జరిగిన భారీ ఆర్థిక మోసం కేసును దేవరకొండ పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు సహ నిందితులను అరెస్ట్ చేసి భారీ మొత్తంలో నగదు,ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈనెల13న బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవ పూడి దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మా బ్యాంకులో కాంట్రాక్ట్ బేసిక్ హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణి బ్యాంక్ లో ఇనాక్టివ్ ఖాతాల వివరాలను దుర్వినియోగం చేసి,నాన్-బ్రాంచ్ కేవైసీ అప్డేట్ ను అక్రమంగా ఉపయోగించి,ఆ ఖాతాల నుండి రూ.2 కోట్ల 65 లక్షల 55 వేల 268 నగదును మోసపూరితంగా బదిలీ చేసినట్లు పిర్యాదులోపేర్కొన్నారు.దేవరకొండ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగానల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ దేవరకొండ డీఎస్పీ ఎం.వి.శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి,సిఐ వెంకట్ రెడ్డి,సిబ్బంది సమన్వయంతో సాంకేతిక,శాస్త్రీయ ఆధారాలను సేకరించి,వివిధ ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులైన లెండల చక్రపాణి,పుట్టా వెంకట రామాంజనేయులు,కేతావత్ రామ్ లాల్,మారేపల్లి శివ లను చాకచక్యంగా అదుపులోకి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్పీ చెప్పారు.నిందితుడు లెండల చక్రపాణి,గత 5 సంవత్సరాలుగా ఎస్బిఐ బ్యాంక్ లో కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ,కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండటం వలన బ్యాంక్ సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సహాయం చేసేవాడు.ఈ క్రమంలో అతనికి బ్యాంక్ లోని అంతర్గత వ్యవస్థలు,ఖాతాల నిర్వహణ విధానాలపై అవగాహన ఏర్పడిందని ఆయన చెప్పారు.అతనికి సూర్యపేట ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ లో పనిచేసే బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులు తో పరిచయం ఏర్పడింది.కుటుంబ ఆర్థిక ఇబ్బందులు,అప్పుల కారణంగా అక్రమంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న చక్రపాణి, రామాంజనేయులు తో కలిసి ఈ మోసానికి పాల్పడ్డారు.రామాంజనేయులు తన అధికార పరిధిలో ఉన్న ఎం ఐ ఎస్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి ట్రాన్సాక్షన్ లు జరగని,డబ్బులు ఉన్న10 ఇనాక్టివ్ బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించాడు.ఆ ఖాతాదారుల పేరు,చిరునామా,ఆధార్, పాన్, ఫోటో,సంతకం వివరాలను సేకరించి, http://Rekhaprint.Info సైట్ ఆధారంగా నకిలీ ఆధార్,పాన్ కార్డులను తయారు చేశారు.బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ వివరాలను గమనించి,రద్దీ సమయాల్లో కంప్యూటర్ లోకి లాగిన్ అయి,ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్ అప్డేట్ చేశారు.అనంతరం యోనో యాప్ ద్వారా కొత్త యూజర్ ఐడి, పాస్వర్డ్, పిన్ సృష్టించారు.ఆ ఖాతాల నుండి నగదును ఇతర వ్యక్తుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేశారు.తదుపరి నిందితులు రాంలాల్,శివ తమ పరిచయస్తుల ద్వారా వారికి తెలిసిన వ్యక్తుల నుండి మీ అకౌంట్ లోకి డబ్బులు వస్తాయి, మీరు నగదు ఇవ్వండి,ఇది లీగల్ ట్రాన్సాక్షన్ అని నమ్మబలికి,కమిషన్ ఆశ చూపించి వారి బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించారు.ఈ క్రమం లో అక్రమంగా సంపాదించిన మొత్తాన్ని 45 శాతం లెండల చక్రపాణి,పుట్ట వెంకట రామాంజనేయులు,10 శాతం కేతవత్ రాంలాల్, మారేపల్లి శివ వాటాలుగా పంచుకున్నారు.ఈ బ్యాంకు ఖాతాదారుడు పల్లికి నరేందర్ కు ఎస్బిఐ కోటి హైదరాబాద్ బ్రాంచ్ ఖాతాలో అక్రమంగా కేవైసీ అప్డేట్ చేసే సమయంలో అతనికి ఇమెయిల్ ద్వారా అలర్ట్ మెసేజ్ వెళ్లడంతో వెంటనే బ్యాంకును సంప్రదించుడశీ తో ఈ ఈ మోసం వెలుగులోకి వచ్చింది. మొదటి నిందితుల నుండి రూ. 1కోటి10 లక్షలు 60 వేలు నగదు,రెండవ నిందితుని నుంచిరూ. 1కోటి 31లక్షలు,50వేలు నగదు,6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును చేదించిన డీఎస్పీ,సీఐ,ఎస్సై,కానిస్టేబుల్స్,హోం గార్డ్ (డ్రైవర్) లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## ఉచిత పాలిటెక్నిక్ సెంటర్లో రెండో విడత మెటీరియల్ పంపిణి

### విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలి

కోదాడ, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క్), కోదాడ ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో రెండో విడత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ సభ్యులు స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య, రిటైర్డ్ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కుడుముల స్వామి దాసులు పాల్గొని మెటీరియర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశ పరీక్షకు సమయం తక్కువ ఉన్నందున ఉపాధ్యాయులు చెప్పే అంశాలు జాగ్రత్తగా విని ఇంటిదగ్గర బాగా మోడల్ పేపర్స్ ప్రాక్టీస్ చేసి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు తెచ్చుకొని మీకు నచ్చిన కోర్సు ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి గారు, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, నందిపాటి సైదులు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, మేళ్లచెరువు వీరభద్రం, కనుకు శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దస్తగిరి హత్యపై ప్రభుత్వం సీరియస్ నిత్యానంద రెడ్డి కోసం పోలీసుల గాలింపు

కడప,ఏప్రిల్21:నగరంలో జరిగిన వైసీపీ కార్యకర్త పెద్దదస్తగిరి హత్య కేసుపై ప్రభుత్వం సీరియస్ అయింది. పోలీసులు లోతుగా విచారణ చేస్తూ కేసును అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్నారు. హత్య వెనుక ఉన్న కారణాలను బయటపెట్టడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. దస్తగిరి హత్యతో సంబంధం ఉన్న వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నిత్యానంద రెడ్డిని వీలైనంత త్వరగా అరెస్ట్ చేసి విచారించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.హతుడు పెద్దదస్తగిరి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో వైసీపీ నేతలకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# హాష్ అయిల్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

## కోట్ల విలువ గల హాష్ ఆయిల్ స్వాధీనం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో ఎప్పుడు లేని తొలిసారిగా భారీ స్థాయిలో హాష్ ఆయిల్ (గంజాయి మొక్కల నుండి తీసిన నూనె) స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాలోని నలుగురు సభ్యులను వరంగల్ డ్రగ్ కంట్రోల్, క్యాట్ పార్టీ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 2 కోట్ల 50లక్షల విలువ గల హాష్ ఆయిల్‌తో రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో హంటల్ సన్ను (23),సువ్వపల్లి గ్రామం,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం,హంటల్ సన్యాసి (23), రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం,కండెల చిన్నబాబు (56), దారకొండ గ్రామం,గూడెం మండలం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కృష్ణా హంటల్ (56),రేకపల్లి,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రానికి చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో నిందితుడు కిలో పాండు ప్రస్తుతం పరారీ వున్నాడు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను తెలియజేస్తూ పట్టుబడిన నిందితులందరు పరిచయస్తులు కాగా, ఇందులో ప్రధాన నిందితుడు



హంటల్ సన్ను తన స్వగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని మిగితా నిందితుల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకుని జల్సాలకు చేసేవారు. కాని నిందితులకు గంజాయి విక్రయాలలతో వచ్చే డబ్బు వారి జల్సాలకు సరిపోకపోవడంతో ప్రధాన నిందితుడు గంజాయి మొక్కల నుండి హాష్ అయిల్‌ను తయారు చేసే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో వున్న కిలో పాండు నిందితుడితో పరిచయం కావడంతో, పాండు ఇచ్చిన సూచనల మేరకు ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గంజాయి మొక్కలను పెంపకం చేపట్టిన అనంతరం, నిందితుడు పాండు తీసుకవచ్చిన పరికరం ద్వారా ఈ ముఠా సభ్యులు గంజాయి మొక్కలను ద్వారా 40కిలోల హాష్ అయిల్‌ను సేకరించారు. ఈ విధంగాంగా తయారు చేసిన హాష్ అయిల్‌లో 20కిలోల హాష్ అయిల్‌ను పాండు తను తీసుకోగా, మిగితా 20కిలోల హాష్ అయిల్‌ను కిలో చోప్పున ప్యాకెట్లలో భద్రపర్చి పట్టుబడిన నిందితులందరు ఐదు కిలోల చోప్పున హాష్ అయిల్‌ను తీసుకోని ముంబాయిలో విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్ తుని రైల్వే స్టేషన్ నుండి ఈ నెల 19 తేది అర్ధరాత్రి కోనార్క్ రైలులో బయలు దేరారు. వరంగల్ రైల్వేలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా ముఠా అనుమానం రావడంతో ఈ ముఠా సభ్యులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో మొన్నటి రోజు దిగిన నిందితులు మంగళవారం ఉదయం ముంబాయి వేళ్ళేందుకు ఈ ముఠా సభ్యులు ఈ రోజు ఉదయం వరంగల్ బస్టాండ్ వద్ద వున్న రైల్వే గూడ్స్ షెడ్ పరిసరాల్లో అనుమాస్పదంగా తిరుగున్నాట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెళ్ళి నిందితులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద హాష్ అయిల్‌ను గుర్తించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసిన 20కిలోల హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున హాష్ అయిల్‌తో పాటు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, వరంగల్ ఏఎప్పీ శుభం, ఏసిపి లు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డ్రగ్ కంట్రోల్ టీం ఇన్స్‌స్పెక్టర్ వై.సతీష్, ఇంతేజార్‌గంజ్ ఇన్స్‌స్పెక్టర్ షూకూర్, ఎస్.ఐలు సందీప్, తేజ ఆర్.ఎస్.ఐలు ఏ.పూర్ణ చందర్ రెడ్డి,కె.మనోజ్ రెడ్డి, ఎల్.లింగారావు,క్యాట్ పార్టీ ఏ.ఆర్.ఏ.ఎస్.ఐలు వి.సుబ్బిరామి రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు బాల రాజు, కె.శ్రీరాములు, యం.డి రబ్బానీ, ఆర్.రాజ్‌కుమార్‌తో పాటు ఇంతేజార్‌గంజ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# వధూవరులను ఆశీర్వదించిన డా.రాజ్ నారాయణ ముదిరాజ్



హైదరాబాద్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సిటిజన్ కౌన్సిల్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ కోఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్ ఢిల్లీ శివకుమార్ ముదిరాజ్ కావ్య నిశ్చితార్థ ముహూర్తానికి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తో పాటు పలువురు మేధావులు, విద్యావంతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి కర్రోల చంద్రయ్య ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ కందుకూరు మండల యువజన విభాగం అధ్యక్షులు కాకి మధుసూదన్ ముదిరాజ్, పాత్రికేయులు కొరివి సురేందర్, ఢిల్లీ లక్ష్మి, నారాయణ, టిసిసి కార్యనిర్వాక కార్యదర్శి జి వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొని వదువరులను ఆశీర్వదించారు.

# సినీనటుడు ప్రకాష్ రాజ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన హిందూ ఉత్సవ సమితి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్ర)హిందూ దేవుళ్ళ పై అనుచిత వాక్యలు చేసిన సీనినటుడు ప్రకాష్ రాజ్ ని వెంటనే అరెస్ట్ చేసి సినిమా ఇండస్ట్రీ నుండి బహిష్కరించాలని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ముఖరం చౌరస్తా లో ప్రకాష్ రాజ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి నాయకులు కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ ఇక ముందు హిందూ దేవుళ్ళ పై హిందువులపై వ్యాంగంగా మాట్లాడిన, యావత్ హిందూ సమాజం కలిసికట్టుగా ప్రతి దాడులు చేయడానికి కూడ వెనుకాడ బోమని హెచ్చరించారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందువులు అంతా ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముస్త్యాల కృష్ణ,జూగేల్ వ్యాస్, ఇరుకుల్లా శ్రీనివాస్,రామగిరి శ్రీనివాస్,తోట తిరుపతి,సుదీర్,ఆకుల సంతోష్, అమిత్ కృష్ణ,మణికంఠ,హరి ప్రసాద్, రాకేష్ రెన్వా, అమిరి శెట్టి రాజు, రెడ్డిమల్ల అశోక్,మల్క ప్రతాప్, తోట కార్తిక్, సాయి, శ్రీపతి సదయ్య,జిల్లా సంజీవ్, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో షరతులు వద్దు




ఖమ్మం, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర)ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు మార్కెట్లలో పడిగాపులు కాస్తున్నా, చేతికి వచ్చిన వరి పంట కళ్ల ముందే ఎండి పోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతి గింజనూ సేకరించాలని, ఎండిపోతున్న వరి పొలాలను కాపాడేందుకు తక్షణమే నాగార్జున సాగర్ జలాలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన రైతాంగ సమస్యలపై ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు, సాగర్ ఆయకట్టు వరి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెరిగి, ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చినా మార్కెట్‌లో సరైన మద్దతు ధర లేక రైతులు కుమిలిపోతున్నారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ మొక్కజొన్న ధర కేవలం రూ. 1700 నుంచి రూ. 1800 వరకు మాత్రమే పలుకుతోందని, ఇది కనీస పెట్టుబడి కూడా రాని దుస్థితిని రైతులకు కల్పిస్తోందని గుర్తుచేశారు. ఇంత కష్టపడి నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే, మార్క్‌ఫెడ్ అధికారులు ఫంగస్ మరియు సన్నాల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పంట నాణ్యత బాగానే ఉన్నప్పటికీ, అధికారులు కావాలనే కాలయాపన చేస్తూ రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలోనూ విపరీతమైన జాప్యం జరగడంతో, రైతులు తమ పంటను కాపాడుకోలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు కృషి చేస్తా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఏప్రిల్ 21(విజన్ఆంధ్ర)మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్లో మంగళవారం రోజున గ్రాడ్యుయేషన్ కార్మని కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థులు, టీచర్లు, ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికారు, అనంతరం విద్యార్థులు నృత్యాలు,ఆటపాటలతో, అలరించారు,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.జిల్లాలోనే ఎక్కువ విద్యార్థులు కలిగిన పాఠశాలగా పేరుగాంచిందని అన్నారు,విద్యార్థులు మంచిగా చదువుకొని ర్యాంకులు తెచ్చుకోవాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు, పాఠశాలలోని విద్యార్థులకు నా యొక్క ప్రోత్సాహకం ఎప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి,ఎంఈఓ తాళ్లమల్ల మల్లేశం,హెచ్ఎం సుంకరి భిక్షం గౌడ్,బాల ప్రసాద్,మాజీ ఎంపీపీ కర్నాటీ స్వామి,మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్,మిరియాల వెంకటేశ్వర్లు,పాల్వాయి జితేందర్ రెడ్డి,,ఎండి అన్వర్, పందుల లింగస్వామి,కంచర్ల సందీప్,దుబ్బ పురుషోత్తం,మండల నాయకులు,వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు,టీచర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# దిగ్విజయంగా రెండవ రోజు శ్వేతార్కుడికి లక్ష పుష్పార్చన



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)కాజీపేట పట్టణంలో కొలువై ఉన్నటువంటి స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో విజయవంతంగా రెండవ రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కాజీపేట పట్టణంలో కొలువై ఉన్నటువంటి స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో విజయవంతంగా రెండవ రోజు లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉదయం స్వామివారికి కాజీపేట పట్టణంలో కొలువై ఉన్నటువంటి స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో విజయవంతంగా రెండవ రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఉదయం స్వామివారికి పంచామృత నవవిధపల రసం సప్తవరణాభిషేకం ర్వహించుకొని అనంతరం సహస్ర మోదకాలచే లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనం నిర్వహించుకుని సామూహిక శ్వేతారక గణపతి సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించి శ్వేతారక గణపతి స్వామి శ్వేతారక గణపతి సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించి శ్వేతారక గణపతి స్వామి శ్వేతారక గణపతి సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించి శ్వేతారక గణపతి స్వామి వారికి లక్ష పుష్పార్చన నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా బ్రహ్మశ్రీ త్రిపురారి నాగరాజు శర్మ చే శ్వేతార్క అర్చన పూజా కార్యక్రమం నిర్వహించారు మరియు శ్రీమతి వేదగిరి నుష్మ గారిచే భక్తి సంగీత సహస్రనామార్చన నిర్వహించారు అనంతరం సాయంత్రం స్వామివారికి మహాగణపతి చతుర్ షష్టి పూజ సహస్ర మోదక లడ్డులతో సహస్ర నామాలు మరియు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు మహారాజు దర్బార్ సేవ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రజిత కవిత సీనమ్మ సరోజన ఉమాదేవి సునీత మమత మంజుష స్వరూప్ చందు వెంకట సాయి తేజ శనగరం రాజమోహన్ కమటాల భాస్కర్ దేవులపల్లి సదానందం ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ ఎలుగూరి వేణుగోపాల్ ఉమారాణి కల్పన విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు 22వ తేదీ వాడవాడ స్వామివారి అన్నదానము మరియు స్వామివారి ఉత్సవమూర్తులచే మూర్తులచే కృత్తిమగా తయారు చేసినటువంటి ఐరావతం పై పురవీధుల్లో కోలాటశ్వేతార్క గణపతి స్వామి వారి ఊరేగింపు మరియు కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు

# జిల్లా వెట్ ల్యాండ్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 20 ఏప్రిల్ సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలసమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వెట్ ల్యాండ్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యకతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు వెట్ ల్యాండ్ సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని నీటి వనరులైన చెరువులు ఆయా మండలాల లోని గ్రామాల వారిగా చెరువు విస్తీర్ణం రికార్డు వెరిఫై చేసుకుని వ్యూవ్ సిద్ధం చెయ్యాలని సర్వే అధికారులను ఆదేశించారు. చెరువుల మొత్తం విస్తీర్ణం డిజిటల్ మ్యాపింగ్, లోతు, వర్షపాతం, చేపల సామర్థ్యం, గ్రౌండ్ వాటర్, చెరువు భూ రికార్డు పరిశీలన, నీటి నాణ్యత అన్ని వివరాలు అటవీ, నీటిపారుదల, మత్స్య శాఖ అధికారులు సమన్వయం అన్ని వివరాలు సేకరించి చెరువును సంరక్షించి పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలనీ తెలిపారు. వెట్ల్యాండ్సునసంరక్షించడం ఒక సామాజిక బాధ్యత గా మెలగాలనీ, నీరు కలుషితం కాకుండా, ప్రకృతిని కాపాడడం లో అందరూ భాగస్వామ్యం కావాలని అధికారులను ఆదేశించారు. అడవులను నరికివేయకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని అటవీ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇరిగేషన్, సర్వే, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లండన్లో తెలుగు విద్యార్థికి ఘోర అవమానం

## -అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన యువకుడు




హైదరాబాద్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : లండన్ లోని యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్ లో ఎమ్మెస్ చేసేందుకు ఈ జనవరిలో వెళ్లిన హైదరాబాద్ కు చెందిన ప్రసాద్ రెడ్డికి ఘోర అవమానం జరిగిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. జనవరి 30న యూనివర్సిటీ యాజమాన్యంతో అకామీడేషన్ విషయంపై మాట్లాడుతుండగా అక్కడ అధికారులు విద్యార్థి ప్రసాద్ రెడ్డి(స్టూడెంట్ ఐడి 25050957)ని తీవ్రంగా అవమానించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ బెగ్గర్, యూస్ లెస్ ఫెల్లో అంటూ అసభ్య పదజాలంతో దూషించారని వాపోయారు. అంతేకాకుండా ఆ విద్యార్థిని బలవంతంగా ఇండియాకి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై యూనివర్సిటీ ఉన్నత అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ ఫలితంలేకుండా పోయిందన్నారు. విద్యార్థి ప్రసాద్ రెడ్డి తనకు జరిగిన అవమానం తట్టుకోలేక మానసిక వేదనతో ఆరోగ్యం క్షీణించింది. కుటుంబ సభ్యుల సహాయంతో ఇండియాకి వచ్చాక కూడా స్ట్రెస్ వల్ల ప్రసాద్ రెడ్డి బ్రెయిన్ సంబంధించిన వ్యాధితో ఆసుపత్రి పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. బహుషత్తులో ప్రసాద్ రెడ్డి విద్యాపరంగా ముందుకు రాణించలేరని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా విద్యార్థి సంఘాల నేతలు భారతదేశంలో విశ్వ విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు కూడా యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్ విశ్వ విద్యాలయంతో ఎటువంటి అనుసంధానం, అవగాహన ఒప్పందాలు చేసుకోకూడదని అలాగే అక్కడికి తెలుగు విద్యార్థులను, భారతీయులను కూడా పంపకూడదని కోరారు.

# రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

## సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 22(విజన్ ఆంధ్ర) జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులను అభినందించి, పలు కేసుల్లో సమగ్ర దర్యాప్తు జరిపి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశించారు. పెండింగ్ కేసులపై సమగ్ర దర్యాప్తు చేపట్టి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో దొంగతనాలు జరగకుండా గస్తీ, పెట్రోలింగ్‌ను పెంచాలని, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహన తనిఖీలు చేపట్టి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి బాధిత మహిళలకు అండగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ననూరు పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన సేవలు అందించాలి

## ప్రజల ఆరో నటిగ్య సంరక్షణకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వేదికలు కావాలి

## నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 21అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మన్ననూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా ఆసుపత్రి పనితీరు, వైద్య సేవల అందుబాటు, రోగులకు అందుతున్న సదుపాయాలపై సమగ్రంగా పరిశీలన జరిపారు. మొదటగా ఆసుపత్రిలో డాక్టర్, ఇతర వైద్య సిబ్బంది ప్రతిరోజూ విధులకు హాజరవుతున్నారా అనే విషయాన్ని తెలుసుకోవడానికి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన, విధి నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యతపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చారో, డాక్టర్ పరీక్షలు ఎలా చేస్తున్నారో, చికిత్స పట్ల సంతృప్తి ఉందో లేదో ప్రశ్నించి వివరాలు సేకరించారు. పి హెచ్ సి లో రోజువారీ అవుట్ పేషెంట్ల (ఓపీ) సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అలాగే రోగులకు ఇచ్చే చికిత్స, మందుల వివరాలను కూడా సక్రమంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదనిహెచ్చరించారు. తదుపరి ఆసుపత్రిలోని ల్యాబొరేటరీ, మెడికల్ స్టోర్, లేబర్ రూమ్ వంటి విభాగాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఔషధాల నిల్వ, పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు. లేబర్ రూమ్‌లో సదుపాయాలు ఎలా ఉన్నాయో పరిశీలించి, గత నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించి, వారికి సమయానుకూలంగా చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలనిఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, వైద్యులు ఇతర అధికారులు, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ మంజుల రాజారం తదితరులు ఉన్నారు.

# భారీ బందోబస్తు నడుమ నిరుపేదల ఇండ్ల తొలగింపు.. గుంటూరులో ఉద్రిక్త పరిస్థితులు

అమరావతి : గుంటూరులోని మోతీలాల్ నగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారీ బందోబస్తు నడుమ నిరుపేదల ఇండ్లను అధికారులు తొలగించారు. అయితే తమకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇండ్లను ఎలా తొలగిస్తారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఫలంగా పిల్లలు, వృద్ధులను తీసుకొని ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానిక ఎమ్మెల్యే నజీర్ వద్దకు వెళ్లి న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు. సాయం లేదు వెళ్లి రైలు కిందపడి చావండంటూ ఉచిత సలహా ఇచ్చారని బాధితులు ఆరోపించారు. మోతీలాల్ నగర్‌లో వైసీపీ నేత నూరి ఫాతిమా పర్యటించారు. ప్రత్యామ్నాయం చూపించాకనే ఇండ్లను తొలగించాలని డిమాండ్ చేశారు.


# గిరిజన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని బోథ్ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో 2026 – 27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు బిఏ,బీకాం(సిఏ) బిజెడ్ సి, ఏం పి సి ఎస్ ,డాటా సైన్స్.ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుంది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు తమ ధ్రువపత్రాలను కళాశాలలో అందించాలని సూచించారు. ఇక్కడ ఉచిత వసతి తో పాటు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు కోచింగ్ కూడా ఇవ్వబడును. వివరాలకు 9849390495, 7702752576 నంబర్లను సంప్రదించగలరు.

# స్పష్టమైన ప్రణాళికతో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం

## 100 శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలి డీఈవో బి. నాగలక్ష్మి





కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 22(విజన్ ఆంధ్ర)ప్రస్తుత విద్యా సంవత్సరంలో సాధించిన ప్రగతిని సమీక్షించి, స్పష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరాన్ని ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్న సంవత్సరాంత సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రాథమిక స్థాయిలో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమాల అమలులో సాధించిన ప్రగతి, లోటుపాట్లను విశ్లేషించి, వచ్చే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు.పాఠశాల వారీగా విద్యార్థుల నమోదు, మూతబడిన పాఠశాలల పునఃప్రారంభం, ఆధార్ ' అపార్ నమోదు స్థితి, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై ప్రస్తుత పరిస్థితిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వచ్చే విద్యా సంవత్సరానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మరమ్మతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి, పాఠశాలల పునఃప్రారంభ సమయానికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. భవిత భవనాల నిర్మాణంలో జాప్యాన్ని నివారించాలని తెలిపారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు అభ్యసనానికి దూరం కాకుండా 45 రోజులపాటు చేయవలసిన రాతపనిపై ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు అందించారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.గత సంవత్సర ఫలితాలను విశ్లేషించి, వచ్చే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్.కే. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ జే. అన్నామని తదితరులు పాల్గొన్నారు.

# ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ను పరిశీలించిన

## తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి , కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి , కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ( మరియు గోకుల్ తాండా పీపీసీ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓ పి ఎం ఎస్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, డీఎం (సివిల్ సప్లైస్), (మార్కెటింగ్) సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక

మల్కాజిగిరి, ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు మల్కాజిగిరిలో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ సఫిల్ గూడ లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కటింగ్ చేశారు. పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు,కరణం గోపి, నాయకు లు పిట్ల రామకృష్ణ ముది రాజ్, బిగుళ్ళ శ్రీనివాస్, సోమారపు రమేష్, బుర్ర రాజుగౌడ్,బిగుళ్ళ ప్రతాప్, నర్సమ్మ, నుందర్, లక్ష్మణ్, ఈశ్వర్,సుధాకర్,మల్లేష్
తదితరులు పాల్గొన్నారు



# జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

## జనగణనలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 21ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు జనగణను సమర్థవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట మండల కేంద్రంలోని ఎం, ఎస్, ఎన్ హైస్కూల్లో జరుగుతున్న జనగణన శిక్షణ తరగతులను వివరాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.గతంలో కాగితంపై జనగణన వివరాల రాసేవారని, ప్రస్తుతం 2027 జనగణన కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్లో డిజిటల్ సర్వే జరుగుతుందని, ఇండ్లు, జనగణన జాగ్రత్తగా చేయాలన్నారు. డిజిటల్ సర్వే చేసేటప్పుడుఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు యాప్లో పొరపాటున తప్పులు నమోదు చేసిన సరిచేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.



ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లే ముందు తమకు అందజేసిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాప్ ఆధారంగా హద్దులను ముందస్తుగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ప్రతి ప్రశ్నకు సమాధానం నమోదు చేసి సర్వేను పకడ్బందీగా చేయాలని తెలిపారు. శిక్షణ సందర్భంగా ఏమైనా అనుమానా ఉంటే క్లియర్ చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, జిల్లా అభివృద్ధికి తోడ్పడే జనగణన పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపినారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, తాహసిల్దార్ సైదులు, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# తహసిల్దార్ సోమపంగు సూరయ్యకు సన్మానం

నడిగూడెం. ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర):సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కోదాడ నియోజకవర్గం వర్గ కమిటీ ఆధ్వర్యంలో నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, నడిగూడెం మండల తహసిల్దార్ గా బాధ్యతలు తీసుకున్న సోమపశీగు సూరయ్య ని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు చింతాబాబు మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుంచి అంచెలు అంచలుగా ఎదిగి తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా సంతోషంగా ఉందని నేటియువత సూరయ్య ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు, మండల ప్రజల సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు సోమ పశీగువెంకటయ్య, నడిగూడెం మండల అధ్యక్షులు చారాల వెంకటాచారి, మరియు మండల కార్యదర్శి వీరబోయిన సైదులు, పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 10 రోజుల్లో 90 శాతం కొనుగోలు లక్ష్యంరాత్రి,పగలు ధాన్యం సేకరణకు ఆదేశం

నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్ర)నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్‌లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి పౌరసరఫరలు,మార్కెటింగ్, డీఆర్డీఏ,రవాణా,కో-ఆపరేటివ్ శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి,పగలు ధాన్యం కొనుగోలు చేయాలని,అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి సేకరించాలని సూచించారు. రానున్న వారం,పది రోజుల్లో రబీ ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా నీడ, తాగునీరు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



లారీలు,హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు.జిల్లాలో నల్గొండ నియోజకవర్గంలోనే 2లక్షల 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల ఆ నియోజకవర్గంలోని అన్ని కేంద్రాలకు ఎక్కువ లారీలు ఏర్పాటు చేసి ప్రతిరోజు 10వేల మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు.ఇంకా10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు.రోడ్లపై ధాన్యం పోయరాదని, అవసరమైతే పాఠశాల భవనాలు,ఫంక్షన్ హాళ్లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి కేంద్రంలో ఒక అదనపు కాంటా ఉంచాలని,ఎక్కువ ధాన్యం వచ్చే గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.మంగళవారం నుంచే యుద్ధ ప్రాతిపదికన రాత్రి,పగలు కొనుగోలు ప్రారంభించి ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలని, మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు.కనగల్, ధర్వేశిపురం తదితర చోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, వారం,పది రోజుల్లో 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు.జిల్లాలో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల మిగతా మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తోందన్నారు.ఏఎంఆర్పీ లైనింగ్ పూర్తి కావడంతో నీటి సౌకర్యం పెరిగి రైతులు బత్తాయి,నిమ్మ తోటలు తీసేసి వరి పండిస్తున్నారని వివరించారు.తన నియోజకవర్గంతో పాటు జిల్లాలో రహదారులు,భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని,ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణా నీటిని అందిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం,మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి,డీసీఓ పత్యా నాయక్,డీఆర్డీఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్,ఆర్టీఓ లావణ్య,మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో సదుపాయాలపై శ్రద్ధ తీసుకోవాలి,

## నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 21గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా కొనసాగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మంగళవారం అచ్చంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాఠశాల ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, వంటశాలలు, నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత కీలకమని, ప్రతి విభాగంలో శుభ్రతను నిరంతరం పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా వంటశాలలో ఆహారం తయారీ సమయంలో నాణ్యత ప్రమాణాలు, శుభ్రతపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, సరైన డైట్ ప్లాన్‌ను అమలు చేయాలని, ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. నిల్వ గదుల్లో ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని, గడువు ముగిసిన పదార్థాలు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారిస్తూ, వచ్చే విద్యా



సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ వారోత్సవాల భాగంగా నేడు నిర్వహిస్తున్న క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మమేకమై ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పినవారినిఅభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను అడిగి తెలుసుకుని, మెరుగైన ఫలితాలు సాధించిన వారిని అభినందిస్తూ, ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, తహసీల్దార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 22(విజన్ ఆంధ్ర)జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు మరియు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని మొత్తం 168 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా రాక ఉన్నట్లు వెల్లడించారు. వ్యవసాయ శాఖ ద్వారా ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియ సక్రమంగా కొనసాగుతోందని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా పొందాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టెంట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తడి లేకుండా శుభ్రంగా తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జనగణనలో తప్పులకు ఆస్కారం ఇవ్వద్దు

## బాధ్యతాయుతంగా చేపట్టాలి కలెక్టర్ చిత్రా మిశ్రాలి

కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 21..జనగణన- 2027లో వివరాలను తప్పులు లేకుండా.. పారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ.. తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. డిజిటల్ సర్వేపై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత సర్వేల్లో పాల్గొన్న సిబ్బంది అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని తెలిపారు. రెండవ దశ ఫిబ్రవరి 2027లోవ్యక్తులవారీగా సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. అధికారులు



ప్రతి కుటుంబం వివరాలు పక్కగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. అందరు వివరాలు గోప్యంగా స్పష్టం చేశారు. జనగణను సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు బాధ్యత విధంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల. లిఅదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూలి నిబంధనలు పాటిస్తూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్.. ఇద్దరి అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్,శిక్షకులు తదితరులు పాల్గొన్నారు


# వచ్చే నెలలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ?

## ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

నిజామాబాద్ ఏప్రిల్21:( విజన్ ఆంధ్ర)జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సందడి మొదలుకానుంది. వచ్చేనెల మే మాసంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఎన్నికల ముసాయిదాను సిద్ధం చేసేందుకు ఏర్పాటు చేపట్టింది. ముసాయిదా జాబితా సిద్ధం చేసి పంపాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. పూర్తిస్థాయిలో ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు సిబ్బంది కార్యచరణ రూపొందించారు. మే నెల నాలుగవ తేదీన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్న విషయం తెలిసిందే. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందులో భాగంగానే వేగంగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కసరత్తు ప్రారంభించింది. దీంతో నెలరోజుల ముందుగానే గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది. జడ్పీ పై జెండా ఎగరవేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసే విధంగా చర్యలు చేపట్టింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 31 జడ్పిటిసి లలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను సిద్ధం చేస్తుంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 31 జడ్పిటిసిలు, 307 ఎంపీటీసీలకు ఎన్నికలు జరగనున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఆయా పార్టీలు తమ క్యాడర్ ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నాయి. ఆయా పార్టీలు తమ సత్తా చాటేందుకు ఎన్నికలను సవాల్ గా స్వీకరిస్తున్నారు.



# వృద్దురాలుకి వాకింగ్ స్టాండ్, 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ వినాయక నగర్ 185 డివిజన్ ప్రెసిడెంట్ పిట్టల నాగరాజు, వినాయక్ నగర్ కు చెందిన భాయమ్మ అనే వృద్దురాలుకి వాకింగ్ స్టాండ్, 5000 రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం ఆయన వినాయక్ నగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్స్ కు అందుతున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వినాయక్ నాగర్ కు చెందిన సీనియర్ నాయకురాలు మంజులని కలిసి ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మైనంపల్లి హన్మంతన్న ఆశీస్సులు ఎల్లవేళలా మీ అందరిపై కచ్చితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ, యూత్, ఎన్ఎస్ యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# 2027 జనాభా స్వీయ-గణన కై ఈ నెల 26 నుంచి ప్రజలకు అందుబాటులో ప్రత్యేక వెబ్ పోర్టల్ : జిల్లా కలెక్టర్ మను చౌదరి

మల్కాజిగిరి, ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్ర): ఈ నెల 26వ తేది నుండి 10వ తేది వరకు ఒక ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా సాధారణ ప్రజలకు స్వీయ-గణన సౌకర్యం అందుబాటులో ఉంటుందనిదీనిని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఒక ప్రకటనలోకోరారు. అలాగేమే 11 నుండి 09 వ తేది వరకు గృహాల జాబితా, గృహ గణన నిర్వహించ బడుతుందని, స్వీయ గణన సౌకర్యానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు, గరిష్ట ప్రచారం కోసం తగిన అధికారిక మార్గాల ద్వారా ఈ విషయాన్ని తెలియ జేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీయ గణన అనేది జనగణనలో ఒక ప్రక్రియ అని, దీనిలో నివాసితులు తమ గృహ సమాచారాన్ని ఆన్లైన్లో నింపి సమర్పిస్తారని, రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం నోటిఫై చేసిన నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం తేది : 11.05.2026 నుండి తేది: 09.06.2026 వరకు గణన అధికారి ఇంటింటికీ వెళ్లి జాబితా చేసే కార్యకలాపాలు ప్రారంభించడానికి 15 రోజుల ముందు వరకు ప్రత్యేక పోర్టల్ తెరిచి ఉంటుందని తెలిపారు. పోర్టల్ తెరిచే తేదీ, క్రియాశీలక కాలం అందులో ప్రదర్శించబడ తాయని, ఈ ప్రక్రియకు సుమారు 15-20 నిమిషాలు పట్టవచ్చునన్నారు. విజయవంతంగా సమర్పించిన తర్వాత, ఒక ప్రత్యేకమైన స్వీయ గణన ఐడీ రూపొందించ




బడుతుందన్నారు. ఇది క్రింది 9 దశలలో కొనసాగడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దశ 1: యాక్సెస్, ప్రారంభ లాగిన్: https://se.census.gov.in దశ 2: గృహ నమోదు : నమోదు చేసుకున్న తర్వాత పేరును మార్చడం కుదరదు. ఇమెయిల్ (ఐచ్ఛికం)దశ 3: భాష ఎంపిక ఓటీపీ ధృవీకరణ నచ్చిన భాషను ఎంచుకోవచ్చు (ఎంచుకున్న భాషను తర్వాత మార్చడం కుదరదు)దశ 4: నివాస స్థాన వివరాలను అందించడం5వ దశ: మ్యాప్లో నివాసాన్ని గుర్తించడందశ 6: ప్రశ్నావళిని పూర్తి చేయడందశ 7: నమోదు చేసిన డేటా సమీక్ష8వ దశ: తుది సమర్పణ: డేటాను లాక్ చేయడం, ఈ చర్య తర్వాత, ఎన్యూమరేటర్ తప్ప మరెవరూ ఎలాంటి మార్పులు లేదా సవరణలు చేయలేరు.సమర్పణ గడువు: సమర్పణకు చివరి తేదీ అన్ని పేజీలలో మార్కీ రూపంలో ప్రదర్శించబడుతుంది. రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం నిర్దేశించిన చివరి తేదీలోగా తుది సమర్పణ చేయకపోతే, స్వీయ గణన పూర్తి అయినట్లుగా పరిగణించబడదు. ×ణ జనరేట్ చేయడం: విజయవంతంగా సమర్పించిన తర్వాత, ఒక ప్రత్యేకమైన 11-అంకెల ఎస్ ఈ ఐడి ("హెచ్" అక్షరంతో మొదలయ్యేది) జనరేట్ చేయబడి ప్రదర్శించ బడుతుంది. దశ 9: ఫీల్డ్ ధ్రువీకరణ: జనాభా గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు ఎస్ ఈ ఐడి ని వారికి తెలియజేయడం.ఐడీ సరిపోలిక: ఎన్యూమరేటర్ మొబైల్లో ఉన్న ఎస్ ఈ ఐడి లలో దేనితోనైనా ఎస్ ఈ ఐడి సరిపోలితే, ఎస్ఈ డేటా నిర్ధారించబడి, ఆమోదించబడి, సమర్పించబడుతుంది. ఎస్ ఈ ఐడి సరిపోలని పక్షంలో, ఎన్యూమరేటర్ గృహ డేటాను మళ్లీ సేకరిస్తుంది.

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా

### మేకల విజయలక్ష్మి కి దళిత అవార్డు



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 21: (విజన్ ఆంధ్ర)భారతరత్న పద్మ విభూషణ్, బోధి సత్వ డాక్టర్ బి అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో అన్ని రంగాల్లో సోషల్ సర్వీసు చేసిన బెస్ట్ అంబేద్కరిస్ట్ లకు తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ తరుపున దళిత రత్న అవార్డుస్ వివ్వటం జరిగినది... అవార్డు తీసుకున్న వారిలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గం చెందిన మేకల విజయ లక్ష్మీ (అలియాస్)వెంకట సుబ్బమ్మ కి దళిత రత్న అవార్డు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ అయిన గంటా సుదర్శన్ చేతులు మీదుగా అందించి నారు.... ఈమె గత 30 సంవత్సరముల నుండి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఎంతో మందికి సేవలు అందిస్తున్నారు... ఇన్ని సంవత్సరాలకి నన్ను గుర్తించి,అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని మరియు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ వారికి కృతజ్ఞతలు తె?పారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మె పై సందిగ్ధత

### ప్రభుత్వానికి విధించిన గడువు నేటితో పూర్తి

### ప్రభుత్వంతో చర్చలు లేకుంటే నేటి అర్ధరాత్రి నుండి సమ్మె



నిజామాబాద్ ఏప్రిల్ 21:( విజన్ ఆంధ్ర) తెలంగాణ ఆర్టీసీలో కార్మికుల సమ్మెపై సందిగ్ధత పరిస్థితి నెలకొంది. తమ డిమాండ్ల సాధన కోసం కార్మిక సంఘాలు విధించిన గడువు నేటితో ముగియనుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నుండి చర్చలకు సంబంధించిన ఆహ్వానం అందకపోవడంతో ఇక కార్మికుల సమ్మె అనివార్యం కానుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం కార్మికులు సమ్మెకు దిగితే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సాధించింది. ఆర్టీసీ కార్మికుల సంఘాల సమ్మెకు అద్దె బస్సుల యజమాన్యాలు మద్దతు ప్రకటించకపోవడంతో ప్రత్యంగి ఏర్పాట్లలో అద్దె బస్సులను వినియోగించను న్నారు. అద్దె బస్సులతో పాటు ప్రైవేటు స్కూల్ బస్సులను నడిపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కార్మికులు సమ్మెకు దిగిన ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారి శీచింది అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కార్మిక సంఘాలతో చర్చలు జరిపే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుండి సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. సాధ్యం కాని డిమాండ్లతో ఆర్టీసీ కార్మికులు సమ్మె హెచ్చరిక చేయడం, ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడమేనని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపే పరిస్థితి లేదన్నది పాలకుల వాదన. అయితే ప్రభుత్వ ఆలోచన విధానాలకు ఏ మాత్రం మద్దతు పలకకుండా తమ డిమాండ్ల సాధనే ఏకైక లక్ష్యంగా కార్మిక సంఘాలు ముందుకు వెళుతున్నాయి. అయితే ప్రభుత్వం సమ్మెకు దిగనున్న కార్మిక సంఘాలతో చర్చల కంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. నేటి రాత్రి వరకు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# మల్లూరు, మంగపేటలో ప్రజా దర్బార్ కార్యక్రమం వినతుల వెల్లువ

### మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
### మహిళా సంఘాలకు 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
### గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కఠిన చర్యలు
### మంత్రి సీతక్క



ములుగు ఏప్రిల్ 21;విజన్ ఆంధ్ర ప్రతినిధి.మంగళవారం :మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి దర్శించుకున్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిలో భాగంగా మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చుంచుపల్లి, కొత్త మల్లూరు, మల్లూరు, నరసింహసాగర్, శనగకుంట ఆవాసం, పూరేడుపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కలిసి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో మంగపేట, కమలాపూర్, బోర్ నర్సాపూర్, కోమటిపల్లి, కొత్తూరు, మొట్లగూడెం, తొండ్యాల లక్ష్మీపురం గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.స్థానిక గ్రామాల్లోని సమస్యలు, అవసరమైన అభివృద్ధి పనులు, ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగ వివరాలను మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.గ్రామ సభలను సక్రమంగా నిర్వహించి, గ్రామ ప్రజలకు అవసరమైన, అందరికీ ఉపయోగపడే అభివృద్ధి పనులకు మాత్రమే నిధులను వినియోగించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా నిధులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని మంత్రి సీతక్క అధికారులను హెచ్చరించారు.మల్లూరు ప్రజా దర్బార్లో 130, మంగపేటలో 210 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా స్థానిక గ్రామాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే సంకల్పంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంతో పాటు అధికారులు గ్రామ ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్ల మంజూరు, ఉచిత విద్యుత్, పోడు భూముల పట్టాలు, పలు రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజా దర్బార్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, పెన్షన్లు, ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలకు వచ్చిన దరఖాస్తులపై ఫీల్డ్ విజిట్ చేసి అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, జూన్ 2వ తేదీ నుంచి నూతన పెన్షన్లను మంజూరు చేస్తామని, రెవెన్యూ-అటవీ అధికారుల సమన్వయంతో పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని, మహిళా సంఘాల సభ్యులకు 60 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఐకేపీ సెంటర్ల ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం చేకూరుతోందని, మహాలక్ష్మి పథకం ద్వారా కోట్లాది మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేస్తున్నామని వివరించారు. జూన్ 2వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, కార్యదర్శుల ద్వారా పరిశీలించి అర్హులకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ నిధులను తాగునీరు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, డ్రైనేజీ పనులు, మోటార్ల రిపేర్లు వంటి గ్రామ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రతి రూపాయిని గ్రామ సభల ద్వారా పరిశీలించి, ఖర్చు చేసిన పనులకే బిల్లులు తీయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. నిధుల దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెండ్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.మంగపేట మండలం కమలాపూర్ గ్రామంలో బస్టాండ్ కావాలని గ్రామస్తులు త్వరగా వెంటనే స్పందించిన మంత్రి సీతక్క బస్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలం ఉంటే వెంటనే వాటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ గోదావరి పుష్కరాల వరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూడాలని పేర్కొన్నారు.సుమారు 70 కోట్ల రూపాయల నిధుల అంచనా తో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండే పుణ్యక్షేత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేయాలని సంకల్పించుకున్నారని పేర్కొన్నారు.త్వరలోనే మంగపేట కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ బస్టాండ్ మార్కెట్ యార్డ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, భూ సమస్యలు తదితర అంశాలపై దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ప్రజా దర్బార్లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని, గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యల కోసం కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫోన్ నంబర్ల ద్వారా దరఖాస్తు స్థితిని తెలియజేస్తామని స్పష్టం చేశారు.అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో మంగపేట మండలం దోమెడ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని 15 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, కుట్టుమిషన్ల దాత చంద్రమౌళి లతో కలిసి పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేఖ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాభి శిల (బొడ్డురాయి) దేవతా ప్రతిష్టాపన మహోత్సవం

శేరిలింగంపల్లి.ఏప్రిల్ 21: (విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి గ్రామంలో నాభి శిల (బొడ్డురాయి) దేవత ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఈ నెల 24, 25, 26 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు శేరిలింగంపల్లి గ్రామ కమిటీ ప్రకటించింది. గ్రామ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్న ఈ మహోత్సవం సంప్రదాయాలు, ఐక్యత, భక్తి భావాలను ప్రతిబింబించేలా నిర్వహించబడుతుందని తెలిపారు.కార్యక్రమాల వివరాల ప్రకారం, ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 10:05 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రహోమం, మంటపారాధన, బ్రాహ్మణ సేవలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 4:00 గంటలకు మంటప దేవత ఆహ్వానం, ప్రతిష్ఠా హోమం జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు జలాధివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం, ఫలాధివాసం నిర్వహించబడతాయి. రాత్రి 9:05 గంటలకు అఖండ సేవ కొనసాగుతుంది.ఏప్రిల్ 25 శనివారం ఉదయం 7:05 గంటలకు దేవతామూర్తుల ఉత్థాపన స్నానం, శైల లేపనం జరుగుతుంది. ఉదయం 8:00 గంటలకు యంత్ర స్థాపన, మూర్తి స్థాపన ప్రధాన కార్యక్రమంగా నిర్వహించబడుతుంది. ఉదయం 10:00 గంటలకు ఐదు వాస్తు హోమాలు, ఉదయం 11:10 గంటలకు బలి హరణ జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు అభిషేకం, అలంకరణ అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు గడప కడతలు, ఊరేగింపు, పోతరాజు, నరసింహ ఎడ్లు, పంబల్లు, బ్రాహ్మణ సేవలతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించబడుతుంది.ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 9:05 గంటలకు గ్రామ బోనాలు, పోతరాజులు, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలు జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు బోనాల దేవతల కుంభం, ఊరంతా రంగం కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ మూడు రోజుల పాటు గ్రామంలో మాంసాహారం, మద్యం పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ మహోత్సవాన్ని ఘన విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుక మరింత వైభవంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతిష్ఠాపన కార్యక్రమం శ్రీమతి & శ్రీ టీ. కృష్ణ, టీ. రేణుక చేతుల మీదుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు రవి యాదవ్, ప్రధానకార్యదర్శి దేవులపల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## ఆర్ టి సి కార్మికుల న్యాయమైన సమ్మె కు యంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు

### యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 21: ( విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె లోకి వెళ్ళడానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి కారణం అని సమ్మె కు సంపూర్ణ మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ విధానాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారుతెలంగాణ సాధన ఉద్యమం లో సకల జనుల సమ్మెలో ఆర్ టి సి కార్మిక వర్గం యొక్క పాత్ర అమోఘం అని ఆ లాంటి పోరాట వర్గం యొక్క డిమాండ్లను సానుభూతి తో ప్రభుత్వమే చొరవ తీసుకుని పరిష్కారం చూపకుండా సమ్మె కు వెళ్ళే విధంగా నియంతృత్వం గా వ్యవహరించటం కనీస ప్రజాస్వామిక చర్య కాదు గత 10 సంవత్సరాల బి ఆర్ యస్ పాలనలో ఆర్ టి సి సమ్మె లు రోజుల తరబడి సాగి ఆ ప్రభుత్వం యొక్క నియంత వైఖరి వలన ఆర్ టి సి కార్మికులు గుండె లు ఆగి చని పోయిన చరిత్ర ఉంది కావునా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి కి పోకుండా సమ్మె నివారణ కు కార్మికుల తో తక్షణమే చర్చలు జరుపాలని, డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది ఆర్ టి సి ని ప్రభుత్వ రంగ సంస్థ గా ప్రకటించి తక్షణమే విలీన ప్రక్రియ ను పూర్తి చేయాలి ఆర్ టి సి లో యూనియన్లు పునరుద్ధరణ చేసి తక్షణమే ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతుల్లో నిర్వహించాలి. వేతన సవరణ, పిఆర్సీ బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి. ఆర్ టి సి లో ఎలక్ట్రానిక్ బస్సులు పెంచటాన్ని తక్షణమే ఉపసంహరణ చేయాలి. వీటితో పాటు కార్మికులు పెట్టిన డిమాండ్ లను మానవతా కోణంలో పరిష్కారం చేయాలని, సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు

## ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర )ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలీలు తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు.జీవితంలో అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, ఒక అవకాశం కోల్పోయినా మరో అవకాశం వస్తుందని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో పట్టుదలగా ఉండాలని సూచించారు. అడ్డంకులు, వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల విద్యను నేర్చుకోవడం సులభమైందని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ను సానుకూలంగా వినియోగిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు.విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు. చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లివిద్యార్థులు మాట్లాడుతూలి కాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

## ఆర్టీసీ సమ్మెకు ఆర్టీసీ తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య మద్దతు

### మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి శేషన్న



మల్కాజిగిరి, ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర): ఆర్టీసీ పరిరక్షణ,ప్రభుత్వ హామీల అమలుకై, తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి (21 నేటి అర్ధరాత్రి నుండి) చేపట్టనున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య పూర్తి మద్దతు ఇస్తుందని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి శేషన్న లు తెలిపారు.మంగళవారంవారు, కుషాయిగూడ డిపో వద్ద బాబు జగ్జీవన్ రావ్, అంబేద్కర్,జ్యోతిరావు పూలే మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆర్టీసీని క్రమక్రమంగా నిర్వీర్యం చేసే విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. కొత్త బస్సులను తీసుకు రాకుండా ప్రైవేటు బస్సులను ఆర్టీసీలో పెట్టుకొని తిప్పుతూ, ప్రైవేటీకరణ దిశగా ముందుకు వెళ్తున్నారని, ఇది కార్మికులకు నష్టం చేసే చర్యలని అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలే తప్ప, ప్రైవేటీకరణకు,ఏజెన్సీలకు కట్టబెట్టే విధంగా ఉండకూ డదని, ఈ చర్యను వెంటనే మానుకోవాలని సూచించా రు. తెలంగాణ ఆర్టీసీలో కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వంపై నిరసనగా చేపట్టిన సమ్మెకు పూర్తిగా తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య మద్దతు ప్రకటిస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, రాష్ట్ర సెక్రటరీ గౌడ రవి కిరణ్, సి హెచ్ నర్సింగ్ రావు, కుషాయిగూడ బస్సు డిపో జేఏసీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, జేఏసీ నాయకులు, మహిళ లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అడిషనల్ డీసీపీ (అడ్మిన్)ను సన్మానించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ఏప్రిల్21:( విజన్ ఆంధ్ర)బదిలీపై వెళ్తున్న అడిషనల్ డీసీపీ (అడ్మిన్) బస్వ రెడ్డిని మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్లో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై బస్వ రెడ్డిని గౌరవించారు.ఎఈ సందర్భంగా కమిషనర్ మరియు సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు బస్వ రెడ్డి అందించిన అంకితభావంతో కూడిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా ఆయన పరిపాలనాపరంగా ప్రదర్శించిన ప్రతిభను, శాఖ పట్ల ఆయనకున్న నిబద్ధతను మరియు ప్రజా రక్షణ కోసం ఆయన పర్యవేక్షణలో అమలు చేసిన వ్యూహాత్మక చర్యలను కమిషనర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఎకమిషనర్ సాయి చైతన్య బస్వ రెడ్డికి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు పాల్గొని, బస్వ రెడ్డిని అభినందిస్తూ ఆయన నూతన పోస్టింగ్లో విజయం సాధించాలని కోరారు.

# అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే గోడపత్రికలు విడుదల

## అదనపు కలెక్టర్ నర్సింగరావు




గద్వాల ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 22న అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పురస్కరించుకుని ఉదయం 8.00 గంటల నుంచి 8.30 గంటల మధ్య విద్యార్థులు, యువతకు గద్వాల ప్రాక్టీసింగ్ హై స్కూల్ నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు. సైకిల్ ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో భాగంగా సైక్లింగ్ వంటి పర్యావరణ హిత మార్గాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతకుముందు గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ఉపాధ్యాయులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసి జిల్లా సమన్వయకర్త శ్రీధర్, ఋషి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ అధికారులు



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్రా); కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం.. ఒకరి ప్రాణాన్ని తీస్తుంది, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది

### – ఎస్పీ యం రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) మద్యం,ఒకరి ప్రాణాన్ని తీస్తుందని,ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని ఎస్పీ యం రాజేష్ చంద్ర వెల్లడించారు.జిల్లాలో మంగళవారం ఒకే రోజు 58 మందికి కోర్టు శిక్షలు, నలుగురికి ఒక రోజు జైలు, మరో నలుగురికి రెండు రోజుల జైలు శిక్షలు, 75,000/- జరిమానా విధించినట్లు తెలిపారు.ప్రమాదాలు విధి కాదు మన నిర్లక్ష్య ఫలితమే అని,క్షణికానందం కోసం సేవించిన మద్యం.. ఒకరి ప్రాణాన్ని తీస్తుంది,

ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని కామా రెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 58 మందికి న్యాయస్థానం జరిమానాలతో పాటు జైలు శిక్షలు విధించిందని,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రమాదాలు విధి కాదు మన నిర్లక్ష్య ఫలితమే" అని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు.మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని, క్షణికానందం కోసం చేసే తప్పు కుటుంబాలను చీకటిలోకి నెడుతుందని హెచ్చరించారు. మీ కుటుంబ క్షేమం కోసమైనా మద్యం సేవించి వాహనం నడపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.

# మత్తు పదార్థాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు




నిజామాబాద్, ఏప్రిల్ 21 :( విజన్ ఆంధ్ర) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిజామాబాద్ జోన్ ఏసీపీ సోమనాథం, ఏ.సీ.పీ ప్రకాష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఐఈఓ రవికుమార్, ఎం.వీ.ఐ శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతో గొప్ప స్థాయికి చేరుకోవాలి

## సంక్షేమ వారోత్సవాల్లో ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి

గద్వాల ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు చక్కగా చదువుకొని తాము అనుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల రెండో రోజు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విద్యార్థి దశలో చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తే వారి భావి జీవితమంతా సంతోషంగా ఉంటుందన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నృత్య, నాటక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు. బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను నివారించేందుకు విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి ఈ వారోత్సవాల సందర్భంగా చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు చేయాలన్నారు. వసతి గృహ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, వసతి గృహ వార్డెన్ లు వారం పాటు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులకు



నిర్వహించిన పోటీల్లో విజేతలకు అధికారులతో కలిసి కలెక్టర్ బహుమతులను అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు చేసిన నృత్య, నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంటగదిని, స్టోర్ రూమ్, తదితర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ప్రత్యేక అధికారి నూకరాజు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, స్థానిక కౌన్సిలర్ వేదవతి, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ నాగరాజు, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వసతి గృహానికి ప్రత్యేక అధికారులను నియమించాలి

## ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

గద్వాల ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమావేశమై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడారు. వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి వసతిగృహంతో పాటు కస్తూర్బా పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లోనూ మండల, జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా రోజుల్లో నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఈ వారోత్సవాల సందర్భంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈనెల 22న ఆయా వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. 23న పేరెంట్ టీచర్స్ మీటింగ్, 24న విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధిపై, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలన్నారు. 25న సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఇచ్చే శిక్షణ పై అవగాహన కలిగించాలన్నారు. చివరి రోజు ఈనెల 26న బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు ఆదనంగా మాక్ పార్లమెంట్, అసెంబ్లీ వంటి ఇన్నోవేటివ్ కార్యక్రమాలతో వారోత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా సంబంధిత విద్యాలయాల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేలా తగు ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' విజయవంతం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 21,(విజన్ ఆంధ్రా);నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో చేపట్టిన పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు కూడా విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు. నిర్దేశిత



ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొనడం సంతోషకరమని, రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, డీపీఓ శ్రీనివాస్, ఆర్టీఓ ర్గాప్రసాద్, వైద్య శాఖ అధికారి సౌమ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధ్యనేత లేకుండా మొదటి జన్మదినం ఎంతో బాధను కలిగిస్తుంది

## కేక్ కటింగ్ లు,బాణా సంచాలు వద్దు
## వీలైతే సేవా కార్యక్రమాలు చేయండి..
## నా నాయకుడు దామోదర్ రెడ్డి మార్గంలోనే నా ప్రయాణం..
## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..

సూర్యాపేట ఏప్రిల్ 21:(విజన్ ఆంధ్ర)విద్యార్థి దశ నుండి దామన్నతో ఆకర్షితులై వారి నాయకత్వంలో ఆనాటి నుంచి ఈనాటి వరకు 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో నేను చూసిన నాయకుడు ఒకే ఒక్క నాయకుడు దామోదర్ రెడ్డి నా నాయకుడు జెండా విడిచిపెట్టలేదు నేను నా నాయకుడిని విడిచిపెట్టలేదు నాకు సొంత ఎజెండా ఏమి ఉండదు. నా నాయకుడి ఏ జెండానే 40 ఏండ్లు నడిపించాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిలబడ్డది కూడా మా నాయకుడు ఎజెండా నిలబెట్టింది నా నాయకుడు లేకుండా జరిగే మొట్టమొదటి జన్మదినం సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు కేక్ కటింగ్ కార్యక్రమాలు దూరంగా ఉండాలని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ప్రతి జన్మదినోత్సవాన్ని మాజీ మంత్రివర్యులు దివంగత సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారితో కలసి జరుపుకున్నానని ప్రస్తుతం ఆయన లేని బాధ మనసు నిండా ఉందని అందుకే నేడు నిర్వహించే తన జన్మదిన వేడుకలను ఆడంబరాలు లేకుండా నిరాడంబరంగా జరపాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తన అభిమానులు నిరాశ చెందవద్దని గత 30 సంవత్సరాలుగా ప్రతి జన్మదినోత్సవన్నీ నా అభిమాన నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి నిర్వహించు కున్నానని అన్నారు. దామన్న పుట్టినరోజు అయినా తన పుట్టినరోజు అయిన ఒకేలా నిర్వహించుకున్నామని అలాంటిది ఆయన లేకుండా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం బాధగా ఉందన్నారు. అందుకే దామన్న తన జీవితమంతా ప్రజాసేవకు పాటుపడ్డారని ఆయన బాటలో నడుస్తూ తన పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఏలాంటి కేకులు కట్ చేయకుండా, బాణాసంచాలు పేల్చకుండా వీలైతే సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఈ విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర)జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం పరిధిలోని జింకలపల్లె గ్రామంలో, తిమ్మాపురం గ్రామంలో, కొండేరు స్టేజి దగ్గర ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట గ్రామంలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





లింగాల గణపురం ఏప్రిల్ 22 ( విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నవాబ్ పేట గ్రామానికి ఈ రెండు సంవత్సరాల కాలంలో మొత్తం 1కోటి 37 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే రెండో విడతలో మరో 30ఇందిరమ్మ ఇండ్లు, 20లక్షల డ్రైనేజీ, రెండు కమ్యూనిటీ హాల్లు, ప్రధాన రహదారికి మారమ్మత్తుతో పాటు మొత్తం 2కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నెల రోజుల్లో మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 21, 2026:ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 2 వారాలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి లతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సెర్ప్ ఏ పి ఎం లు, వి ఓ ఎ లు, సూపర్వైజర్లతో మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభమవుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటరును 2002 సంవత్సరం ఓటరు జాబితాకు మ్యాపింగ్ చేయాలని, ఇంకా మ్యాపింగ్ కానీ ఓటరు వివరాలు సేకరించి వారు ఇక్కడి నుంచి వచ్చారు వివరాలతో పోల్చుకొని భారత ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను వేగంగా చేయడంలో పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వి ఓ ఎ లు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసే మ్యాపింగ్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిరోజు మాపింగ్ ప్రక్రియపై పురోగతి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వి ఓ ఎ లు, సూపర్వైజర్లు, సెర్ప్ ఏ పి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంప్లాయిమెంట్ పెంచాలి ఖానాపూర్ ఎమ్మెల్యే

### రిమ్స్ హెల్పడెస్క్ సిబ్బందిని ట్రైబల్ ప్రజలకు అందుబాటులో ఉంచాలి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ రిమ్స్ హెచ్ డి ఎస్ మీటింగ్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన జరగగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతు.... రిమ్స్ ఆసుపత్రికి ఏజెన్సీ ప్రాంతాల నుండి వస్తున్న రోగులను చిన్న వాటికి కూడా నిజామాబాద్ , హైదరాబాద్ రిఫర్ చేయకుండా ఇక్కడే ట్రీట్మెంట్ అందేలా చూడాలి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రిక్రూట్మెంట్ లో మాకు కూడా అవకాశం కల్పించాలని కలెక్టర్ ని కోరారు.రిమ్స్ ఆసుపత్రి లో నూతన యంత్రాలను కలెక్టర్,ఎంపీ తో కలిసి టెంకాయ కొట్టి , రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉట్నూర్ హాస్పిటల్ లోనే డెలివరీ అయ్యే విధంగా సిబ్బంది , సౌకర్యాలు కల్పించాలి. మరియు మార్చూరి నిర్మాణం చేపట్టాలి , మదర్ హాస్పిటల్ నిర్మించాలి .రిమ్స్ ఆసుపత్రి హెల్పడెస్క్ సిబ్బంది నీ యాక్టివ్ చేసి ట్రైబల్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి , హాస్పిటల్ లో ఎంప్లాయిమెంట్ పెంచి సిబ్బంది ప్రజలకు అండగా ఉండాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న వారిని హైదరాబాద్ రిఫర్ చేయకుండా రిమ్స్ లోనే చికిత్స అందేలా చూడాలి . ప్రతి మూడు నెలలకు హెచ్ డి ఎస్ మీటింగ్ నిర్వహించాలి, అంబులెన్సులు అందుబాటులో ఉంచి మరిన్ని పెంచేందుకు ప్రపోజల్ పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్ , రిమ్స్ సిబ్బంది, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



నడిగూడెం ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శెట్టి రజిని ని మంగళవారం ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు సంబంధించి వివిధ అంశాలలో ముందుండి విజయవంతంగా పూర్తి చేస్తున్న నేపథ్యంలో ఆమెను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడంతో లెక్చరర్లు, ఉపాధ్యాయులను అభినందించారు. అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. మండలంలో కూడా గురుకుల బాలికలు టాపర్స్ గా నిలవడం అభినందనీయం అన్నారు. పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. రజిని గతంలో సావిత్రిబాయి పూలే అవార్డును కూడా అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రజనీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సన్మాన గ్రహీత రజనీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించిన ఫలితంగానే తనకు గుర్తింపు లభించింది అన్నారు. ఇకముందు కూడా ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో సోనాల ఆదర్శ మండలంగా నిలవాలి

### ఎస్పీ అఖిల్ మహాజన్

### గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి – మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



సోనాల ,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) అదిలాబాద్ లోని ఎస్పీ క్యాంపు ఆఫీసు లో ఎస్పీ అఖిల్ మహాజన్ ను మంగళవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ బిందుజా సుదీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, యువ నాయకుడు ఈర్ల అభిలాష్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి ఎస్పీ కి వివరించడం జరిగింది. గ్రామంలో ప్లాస్టిక్ ను నిషేధిస్తూ స్టీల్ ప్లేట్ లను, గ్లాస్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఆటో డ్రైవర్ లకు ఇన్సూరెన్స్ చేస్తున్నామని ఎస్పీ కి వివరించడం జరిగింది. మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చెయ్యాలని విన్నవించగా త్వరలో మండల కేంద్రంలో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. అతి త్వరలో గ్రామంలో పర్యటిస్తామని హామీ ఇచ్చారు. తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని, సొసైటీ చేసే సేవలు ప్రజలకు ఉపయోగ పడేలా ఉన్నాయన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందించాలని అన్నారు. హెల్మెట్ పై అవగాహన కల్పించి హెల్మెట్ లను పంపిణీ చెయ్యాలని ఎస్పీ సూచించగా, సొసైటీ ఆధ్వర్యంలో హెల్మెట్ లను పంపిణీ చేస్తామని మాజీ ఎంపీపీ ఎస్పీకి తెలుపగా అభినందించారు

## డయల్ 100 కు వచ్చే ప్రతి కాల్ పై వేగంగా స్పందించి, సరైన పరిష్కారం చూపాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వార్డ్ పోలీస్ ఆఫీసర్ విధుల నిర్వహణ కచ్చితంగా జరగాలి**

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తూ ప్రమాదాల నివారణ కృషి చేయాలి.**

**బెయిల్ పై ఉన్న నిందితుల హాజరు పట్టికను సక్రమంగా నిర్వర్తించాలి.**

**మావల పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం ఉదయం మావల పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ, సిబ్బంది విధులను, పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితుల పట్ల వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, నేరస్తులు దొంగతనాలు చేసి వాహనాల యొక్క చేసేస్ నంబర్ను చెరిపివేసి వినియోగిస్తారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా స్వంతంగా సమాచార వ్యవస్థను, నిఘా వ్యవస్థను, అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా వార్డు పోలీస్ ఆఫీసర్ల ద్వారా ఎంక్వైరీ జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా పలు కేసులలో బెయిల్ పై ఉంటూ, పోలీస్ స్టేషన్కు హాజరుకు రాని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, సక్రమంగా రాని వారి బెయిల్ రద్దుకై సిఫార్సు చేయాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్ నందు ఉన్న రికార్డులను పరిశీలించారు, బాధితుల సమస్యలపై సరైన దర్యాప్తు చేసి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. డయల్ హండ్రెడ్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క కాల్ కి వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, బాధితులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రయత్నించాలని, సమస్యలను పరిష్కరించేలా చర్యలను చేపట్టాలని తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పెద్దది కాకుండా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని తెలిపారు. రాత్రి సమయాల్లో మరియు మధ్యాహ్నం సమయాలలో దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ ఐపిఎస్, సిఐ కర్ర స్వామి,ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ను ఆకస్మికంగా పరిశీలించిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళ వారం జిల్లా కేంద్రం లో గల స్థానిక రిమ్స్ ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోనే అత్యవసర సమావేశాన్ని నిర్వహించి, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారుఎమ్మెల్యే మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వనరులు, సిబ్బంది, వైద్యుల కొరత కారణంగా ప్రజలకు సరైన వైద్య సేవలు అందడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ వంటి దూర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించినప్పటికీ, తగిన సిబ్బంది లేమి కారణంగా అందుబాటులో ఉన్న సదుపాయాలు పూర్తిగా వినియోగంలోకి రావడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పరిపాలనతో పాటు రాష్ట్ర స్థాయిలో కూడా చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇప్పటికే కొంతమంది వైద్యులను నియమించినప్పటికీ, ఇంకా అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దనంగా, ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ (బయో వేస్ట్ మేనేజ్మెంట్) సరైన విధంగా లేకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల ఆరోగ్య భద్రత దృష్ట్యా బయో వేస్ట్ నిర్వహణను తక్షణమే మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ ,ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాముమున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మీవాడ, జైజవాన్ నగర్, తాటిగూడ,చిల్కూరి లక్ష్మీనగర్, భగ్యనగర్ కాలనీల్లో నిర్మాణం పూర్తి అయిన ఇండ్లను ఆమె ముఖ్య అథితిగా హాజరై గృహా ప్రవేశాలు చేశారు. ఇండ్ల నిర్మాణాలు..బిల్లులు వచ్చి తీరుగురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డివిజన్ ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్, కౌన్సిలర్ సంజయ్, గంటా జీవన్, బబ్లు, నాయకులు బండారి సతీష్ పాల్గొన్నారు. వేదల సొంతింటి కలను సాకారం చేసేలా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. సకాలంలో ఇండ్లు పూర్తి చేసుకుంటు బిల్లులను పొందాలని సూచించారు.ప్రభుత్వం వేదల కోసం అమలు చేసే పథకాలను వినియోగించుకుంటురాణించాలన్నారు. పట్టణాభివృద్ధి మున్సిప్ కౌన్సిల్ తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు.

## అంగన్ వాడి టీచర్లకు ఫోన్లు అందజేసినబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద అంగన్ వాడి టీచర్లకు అందజేస్తున్న 5+ ఫోన్లను మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని బోథ్, సోనాల, ఇచ్చొడ, నెరడిగొండ, బజార్ హత్నూర్, సిరికొండ మండలాలకు చెందిన 289 మంది అంగన్ వాడి టీచర్లకు, సూపర్ వైజర్లకు, బ్లాక్ కోఆర్డినేటర్లకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... సెల్ ఫోన్లు ఇవ్వడం బానే ఉంది కాని, ప్రభుత్వం అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఇంచార్జి వినూత్న, బ్లాక్ కోఆర్డినేటర్ శివాజీ, మండల సూపర్ వైజర్లు లలిత, మంజుల, విమల, మౌనిక, జంగుబాయి, సుమలత మరియు అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న వెదిరె బ్రదర్స్



మునుగోడు ఏప్రిల్ 21(విజన్ఆంధ్ర)మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందినవెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయంగా అనారోగ్యంతో బాధపడుతున్న జీడిమడ్ల వంశీ (తండ్రి నాగయ్య)కి వైద్య ఖర్చుల నిమిత్తం నాలుగు వేల రూపాయలను ప్రతి నెల అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ వెదిరె విజయేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### – జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఇచ్చోడ మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 'స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్'లో భాగంగా నిర్వహించిన వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో ఈ కళాశాల 91 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉచిత విద్యతో పాటు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న 'స్టార్ 50' వంటి శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా బాలికా విద్య ఆవశ్యకతను గుర్తు చేస్తూ, 6 నుండి 14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించే 'రైట్ టు ఎడ్యుకేషన్' చట్టం గురించి వివరించారు. సెలవుల అనంతరం విద్యార్థులు గైర్హాజరు కాకుండా పాఠశాలలకు రావాలని, డ్రాపౌట్స్ లేకుండా చూడటంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.అనంతరం అధికారులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. గత ఏడాది వరదల కారణంగా కూలిపోయిన ప్రహరీ గోడ సమస్యను పరిష్కరించేందుకు, పాఠశాల ఆధునీకరణకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ నిధులతో విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, డార్మిటరీల మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సరిపడా నీరు తాగుతూ హైడ్రేటెడ్గా ఉండాలని, ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని కూలిన ప్రహరీగోడ, డ్రైనేజీ నిర్మాణాలను కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తనాజీ, తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ రవీందర్, ప్రిన్సిపాల్ గీతాంజలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో నీటి నిల్వ సమస్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్షేత్రస్థాయి పరిశీలన



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల తలెత్తుతున్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నేరెడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలాల్లోని పలు వరద నీటి నిల్వల బ్లాక్ స్పాట్ లను ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించి, నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎముందుగా నేరడిగొండ మండలంలోని కిష్టాపూర్ వే బ్రిడ్జి నీ కలెక్టర్ పరిశీలించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా, అవసరమైన మార్పులు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఇచ్చోడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న కాలువ నిర్మాణాన్ని, గత వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా వచ్చి చేరుతున్నట్లు గుర్తించి, దానికి అవసరమైన పరిష్కార మార్గాలను అధికారులతో చర్చించారు.ఎఅనంతరం గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామ పరిధిలో గల ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్ను అధికారులు తనిఖీ చేసి, హాస్టల్ ఆవరణలోకి నీరు చేరడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సమస్యకు ప్రధాన కారణమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.ఎఈ పరిశీలనలో డిపిఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ట్రైబర్ ఈఈ తనాజీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి సంక్షేమ అధికారి సునీత, తహసీల్దార్లు కలిమ్, ఇమ్రాన్ ఖాన్, కవిత, ఎంపిడిఓలు రవీందర్, శేఖర్, డిప్యూటీ ఈఈ రాజేష్, కేఎన్ఆర్, జాతీయ రహదారి విభాగం ప్రతినిధులు శాలిని, సుకుమార్, సోమా నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు, తదితరులు.

## ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీ దర్శు షోరి లొంగుబాటు

### భారీ ఆయుధాలు స్వాధీనం



చర్ల , ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కాంకేర్ లో మంగళవారం ఒక మావోయిస్టు లొంగిపోయాడు, దీంతో మావోయిస్టు వ్యతిరేక పోరాటంలో కాంకేర్ పోలీసులు మరో కీలక విజయాన్ని సాధించారు. ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీ (పిఎల్జిఎ కంపెనీ నెం. 05) పిపిసిఎం అయిన దర్శు షోరి హింసను విడనాడి, ప్రధాన స్రవంతి సమాజంలో కలవాలని నిర్ణయించుకున్నారు. రూ. 8 లక్షల రూపాయల రివార్డు ఉన్న దర్శు షోరి, ఒక ఏకే-47 రైఫిల్తో పోలీసు సూపరింటెండెంట్ నిఖిల్ రాఖేచా లొంగిపోయారు. పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ (బస్తర్ రేంజ్) సుందర్రాజ్ పి. ఈ నిర్ణయాన్ని స్వాగతించారు మరియు హింసను విడనాడటానికి సిద్ధంగా ఉన్నవారికి పునరావాస ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, అయితే అశాంతిని ప్రేరేపించేవారు కఠిన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందని స్పష్టమైన సందేశాన్ని పంపారు. ప్రభుత్వ విధానాల ప్రభావంతో, ఇతర కేడర్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఇప్పుడు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

## ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ పోర్ట్ నైట్ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లోఅవగాహన పెంపొందించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ పోర్ట్ నైట్ (ఏప్రిల్ 15-30)కార్యక్రమంలో భాగంగా అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూమి సంరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత అని ముఖ్యంగా నేల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి చర్యలు పర్యావరణానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి ఆరె భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు యువతలో పర్యావరణం పై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# హట్టహాసంగా ఏమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ :21) : సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా, హట్టహాసంగా మంగళవారం నాడు నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణాన్ని తలపించింది. పట్టణం అంతటా ఎమ్మెల్యే ఫ్లెక్సీలు, బ్యానర్లు అలంకరించగా, కార్యకర్తలు, అభిమానుల సందడి నెలకొంది. మండలాల వారీగా వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రేన్లతో గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణుల మధ్య భారీ కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణం 13వ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సేవా భావాన్ని చాటుకున్నారు. ప్రత్యక్షంగా సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యారావు, మాజీ ఎమ్మెల్యే, చంటి క్రాంతి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అధ్యాపకులకు ప్రభుత్వం ఆరోగ్య బీమా కల్పించాలి

**- టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్**



హైదరాబాద్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : గత వారం రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లారెడ్డి విద్యాపిట్ యూనివర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకురాలు పి.రమాదేవి కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.30207 ఆర్థిక సాయం అందజేసినట్లు తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ప్రస్తుతం రమాదేవిని ఆరోగ్యాం నిలకడగా ఉందని తెలిపారు. విషయం తెలుసుకొని తక్షణమే స్పందించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. రమాదేవికి కాలు, చేతికి ఫిజియోథెరపీ చేస్తూన్నారని, ఇప్పటి వరకు రూ.3 లక్షలు ఖర్చు అయినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సాంకేతిక కళాశాలల్లో యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ఉద్యోగులకి గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ ఉండాలని, కానీ అది అమలు కావడం లేదన్నారు. దీంతో అధ్యాపకులకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ విషయంలో నిబంధనల ప్రకారంగా ఫ్యాకల్టీకి అనుకోని సంఘటన జరిగితే అందాల్సిన ఆరోగ్య బీమా కళాశాలలు అందజేయడం లేదన్నారు. ప్రతి కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకి ఆరోగ్య బీమా కల్పించే వరకు ప్రభుత్వంపై వత్తిడి పెంచుతాం అన్నారు.

# భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు..

**- మూడో రోజు వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని...**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం2026 మూడో రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శంకర జయంతి వేడుకలతో పాటు అమ్మవారి నిత్యాహ్నికం, మకర వాహన సేవలను ఉభయ దాతలు నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులతో కలిసి వేడుకలను దర్శించుకున్నారు.

# మొక్కజొన్నకు 26 క్వింటాల నిబంధన వద్దు మొత్తం పంట కొనాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ - నాగులవంచలో రాస్తారోకో**



ఖమ్మం, ఏప్రిల్ 21: విజన్ ఆంధ్ర : రైతులు పండించిన మొక్కజొన్నను 26 క్వింటాల నిబంధన లేకుండా మొత్తం కొనుగోలు చేయాలని, కాంటా వేసిన పంటను వెంటనే లారీల ద్వారా తరలించాలని, బస్తాల కొరత తీర్చాలని కోరుతూ నాగులవంచ వద్ద ఖమ్మం–బోనకల్ రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎకరాకు 26 క్వింటాలు మాత్రమే కొంటున్నారని, రైతు 40–45 క్వింటాళ్లు పండిస్తే మిగతా పంట ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నించారు. బస్తాలు లేక రైతులు సొంత డబ్బులతో కొంటున్నారని, కొన్న పంటను 15–20 రోజులు కల్లాల్లోనే ఉంచుతున్నారని, లారీలు లేవంటున్నారని విమర్శించారు. అకాల వర్షాలకు పంట నష్టం జరుగుతోందని, వెంటనే లారీలు పెట్టి పంటను తరలించాలని కోరారు. మధిరలో లక్షన్నర ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించి 26 క్వింటాల నిబంధన ఎత్తేసి మొత్తం పంట కొనేలా మార్క్‌ఫెడ్‌కు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తోటకూర వెంకట నరసయ్య, మండల నాయకులు ఆలస్య రవి, బల్లి చిన్న వీరయ్య, మడిపల్లి కిరణ్ బాబు, ఆళ్ల మాధవరావు, రౌతు అప్పారావు, బండి నరేష్, ఓబన బోయిన, బోయిన అచ్చయ్య, గడ్డం కోటేశ్వరరావు, కూచిపూడి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కష్టానికి ఫలితంగా సెక్రటరీ పదవిని రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.

**- వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్.**



జూలూరుపాడు ఏప్రిల్ 22 (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా టీ పీ సీ సీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలను ప్రకటించిన నేపథ్యం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటరీగా నూతనంగా నియమితులై న జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ వాస్తవ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ (ఆర్కే) నాయుడు ను వైరా శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రామదాసు నాయక్ కొత్తగూడెం ఎదురుగడ్డ లోని తన స్వగృహంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సహనం సంయమనం ఎంతో అవసరమని, కాంగ్రెస్ పార్టీకి ఎన్ని కష్టనష్టాలు వచ్చినా పార్టీని విడనాడకుండా , సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందు కు గోపు రామకృష్ణ (ఆర్కేనాయుడు)ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పదవి వరించిందని, ఇది కాంగ్రెస్ పార్టీ ఆర్కె సేవలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆర్ కె కు పట్టం కట్టిందని పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇస్తుందని ఆర్కె నాయుడు ఎంపిక ఉదాహరణ అని ఈ పదవి ద్వారా (ఆర్కే)సామాజిక చైతన్యం లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లోనూ పాటు పడి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తేవాలి అని అన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ కు ఆలిండియా రెండవ ర్యాంక్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్: దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ టి ఏ యొక్క జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అఖిల భారత ర్యాంకుల్లో ( ఏఐఆర్,) విశేష విజయాలను సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్ లో రెజోనెన్స్ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి తమ విద్యార్థులు సాధించిన అగ్ర ర్యాంకుల పట్ల ఆనందం వ్యక్తపరిచారు.విద్యార్థుల ర్యాంకుల వివరాలు ఏఐఆర్ 2 : నానాల నాగ చైతన్య (అప్ నెంబర్ 260310339623) పిడబ్ల్యుడి జనరల్ విభాగంలో ఏఐఆర్ 2, పిడబ్ల్యుడి – ఓబీసీ విభాగంలో ఏ ఐ ఆర్ 1 ఏఐఆర్ 228 : సిహెచ్. సాయి వర్షిత్ (అప్ నెంబర్ : 260310128622), ఏ ఐ ఆర్ 410 ( టి డబ్ల్యు బి డి సి ఆర్ ఎల్ ) : బిల్లా సాయినాథ్ రెడ్డి (అప్ నెంబర్: 260310934739), ఏఐఆర్ 508 : ఎ. రితిక (అప్ నెంబర్: 260310041885), ఏ ఐ ఆర్ – 777 : పి. కార్తికేయ (అప్ నెంబర్ : 260310124476), ఇక్బాల్ (అప్ నెంబర్ : 260310405614), ఏఐఆర్ 1012 : ఎం. సాయి కౌశిక్ (అప్ నెంబర్ : 260310386378), ఏఐఆర్ 1278 : ఎం.డి. అష్హర్ ఏఐఆర్ 2572 : ఆర్. జయంత్ (అప్ నెంబర్ : 260310262227), ఏఐఆర్ – 3239:8.50 (ఙూజూజూ చీశ: 260310129007), ఏఐఆర్ ాూ×= 3635 : ఎస్. ఆకర్ష్ (అప్ నెంబర్ : 260310009384), ఏఐఆర్ 5058 : జె. హర్షిత్ (అప్ నెంబర్ : 260310757255), ఏఐఆర్ 5635 : వై. సాత్విక (అప్ నెంబర్ : 260310124456), ఈ అద్భుత ర్యాంకులతో పాటు, రెజోనెన్స్ వరంగల్కు చెందిన మరో 13 మంది విద్యార్థులు 99+ పర్సెంటైల్ సాధించి, దేశంలోని ప్రతిష్టాత్మక నీట్ లో సీట్లు పొందే అర్హతను సంపాదించారు.ఈ విజయాలు విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మరియు రెజోనెన్స్ వరంగల్ ఫ్యాకల్టీ బృందం యొక్క నిబద్ధతకు నిదర్శనం. సుదీర్ఘ అనుభవం, సిస్టమాటిక్ అకడమిక్ ప్లానింగ్, మరియు వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను అగ్రస్థాయికి చేర్చడం మా లక్ష్యం అని శ్రీ లెక్కల రాజిరెడ్డిగారు అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మరియు ఫ్యాకల్టీ సభ్యులకు రెజోనెన్స్ వరంగల్ యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇంతకుమించి అద్భుత ఫలితాలను సాధించేందుకు కట్టుబడి ఉన్నామని ఛైర్మన్ ధీమా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఛైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి , మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి ఎ ఓ లెక్కల రమ్యారాజిరెడ్డి, అకాడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు , అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఖమ్మంలో గుజరాతి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, ఏప్రిల్ 21 ( విజన్ ఆంధ్ర ) : ఖమ్మంలో గుజరాతి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు విచ్చేసి కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంఘం యొక్క ప్రాముఖ్యత మరియు వీరి యొక్క జీవనశైలి గురించి మాట్లాడారు. ఖమ్మం నగరం లో వివిధ రకాల వ్యాపారాలు చాలా కష్టపడి చేశారు. ఇప్పటికీ ఈ సంఘ ప్రజలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండటానికి ఇష్టపడతారు మరియు ఇంటి పెద్ద చెప్పిన మాట జవదాటరు , మహిళలు కూడా ఇంటి కార్యకలాపాలు చూసుకుంటూ తమ చిన్న పిల్లలకు మంచి సంస్కారం నైతిక విలువలను నేర్పిస్తారు ఇది వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని తెలిపారు.ఖమ్మంలో అనేక ప్రాంతాలలో రోడ్ల విస్తీర్ణం ద్వారా అభివృద్ధి జరుగుతుందని ఏ ప్రాంతమైన స్థానిక ప్రజల అభీష్టం మేరకు రోడ్ల విస్తీర్ణ చేపడతానని తెలియజేశారు. ఈ రెండున్నర సంవత్సరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్ల విస్తీర్ణ పనులు జరిగాయని రానున్న ఐదు సంవత్సరాలలో మరొకమారు ప్రజల కోరిక మేరకు, వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రశాంతమైనటువంటి స్వచ్ఛమైన ఖమ్మం దిశగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ త్రీ టౌన్ ప్రాంతంలో సుందరీకరమైన కేబుల్ బ్రిడ్జి, అధునాతన వ్యవసాయ మార్కెట్, అదేవిధంగా ఖమ్మంలో ఖిల్లా పై రోపువే ఏర్పాటు చేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ వ్యక్తిని బెదిరించడం గాని, బలవంతంగా గాని రోడ్డు విస్తరణ పనులు చేయలేదని స్థానిక ప్రజల అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ ఈ యొక్క కమ్యూనిటీ హాల్ మా సమాజ ప్రజలకే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందని అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు , ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్ , ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి , ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పాడిబండ్ల యుగంధర్ , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ , స్థానిక కార్పొరేటర్ యర్ర గోపి ,గుజరాతి సమాజ్ తరపున ఛగన్ పటేల్, దినేష్ పటేల్ మొదలైన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 22(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, సమయపాలనతో అమలు చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ఏఈఆర్‌వోలు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు), సూపర్వైజర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు సుమారు 70 శాతం ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి అయిందని, మిగిలిన 30 శాతం పనులను అత్యంత ప్రాధాన్యంతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ బూత్‌ల వారీగా మ్యాపింగ్ పురోగతిని సమీక్షించి, ప్రతి ప్రాంతంలోని పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. మణుగూరు మండలంలో కేవలం 37 శాతం మాత్రమే మ్యాపింగ్ పూర్తవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగుల బదిలీలు, వలసలు వంటి కారణాల వల్ల ఆలస్యం జరిగిందని అధికారులు తెలిపారు. దీనిని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మ్యాపింగ్ వేగవంతం కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్‌ఓకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించి, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ, ప్రతి గృహానికి చేరుకుని ఖచ్చితమైన వివరాలు సేకరించాలని ఆదేశించారు. మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న మండలాలు, పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, జాప్యానికి గల కారణాలను వెంటనే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన సిబ్బంది లేదా సాంకేతిక సహాయం అవసరమైతే ఆలస్యం చేయకుండా ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో డేటా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాధా బైనమా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్:21 పరిశ్రమలలో ప్రమాదాలు జరుగకుండా పరిశ్రమల యజమనులు రక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణం లోని సిర్పూర్ పేపర్ పరిశ్రమను ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల రక్షణ పై ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ కార్యక్రమము లో నిజామాబాద్ డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ లక్ష్మి కుమారి ఎస్ పి ఎం వైస్ ప్రెసిడెంట్ ఎ కే మిశ్రా తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్మాగారాలలో బద్రత ప్రమాణం పాటిస్తూ ప్రమదళ్ళు జరగకుండా యజమన్యులు అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమలలో పని చేసే కార్మికుల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు సంబవిస్తే వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలలో నిలువ వుండే క్లోరిన్, యాసిడ్ వంటి విషపూరీత పదార్థాలు లికేజి కాకుండా కట్టు దిట్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నికల్ నిపుణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్. పి. ఎం. పరిశ్రమ జనరల్ మేనేజర్ ఎస్ ఎం గిరి, సేఫ్టి మేనేజర్ ఆర్ శ్రీనివాస్, కమర్షియల్ జి యం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయములో జనాభ గణన ప్రక్రియలో భాగంగా ఇళ్ల గణన కార్యక్రమములో విధులు నిర్వహించే ఎన్యూమరేటర్లు, సూపెర్ వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల గణన పై మాస్టర్ ట్రైనర్లు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్దగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏమైనా అంశాల పై అర్థం కాకపోతే శిక్షకుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ల గణన కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమములో గణాంక అధికారి గురువయ్య, మాస్టర్ ట్రైనర్లు ఉషన్న, ఎన్యూమరేటర్లు, సూపెర్ వైజర్లు, పాల్గొన్నారు.



# బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొండ గోపి



చింతకాని, ఏప్రిల్ 21: విజన్ ఆంధ్ర : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను చింతకాని మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొండ గోపి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతకాని మండల సమస్యల గురించి చర్చించారు. అనంతరం కరీంనగర్‌లోని శ్రీ మహంకాళి అమ్మవారిని బండి సంజయ్, కొండ గోపి కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# ముండ్ల పొదలను తొలగించాలని సర్పంచ్ కు వినతి పత్రం అందజేసిన గ్రంథ లయపాలకురాలు

**- మౌనిక**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 21(విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దొమకొండ మండల కేంద్రంలోని గ్రంథాలయం ముందు ఉన్న ఆనంద భవనం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు తొలగించి భద్రతా చర్యలు తీసుకోవాలని దోమకొండ గ్రంధాలయ అధికారి మౌనిక సర్పంచ్ ఐరన్ నర్సయ్యకు వినతి అందించారు.ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి త్వరితగతిన చర్యలు తీసుకుని గ్రంథాలయ పాఠకుల భద్రతను కాపాడాలని కోరారు. అనంతరం సర్పంచ్ ఐరన్ నర్సయ్యను శాలువాతో సన్మానం చేశారు. దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడి గాలుల పట్ల ఉపాది హామీ కూలీలు జాగ్రతలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్:21 ఉపాది హామీ పనికి వచ్చే కూలీలు ఎండ తీవ్రత పట్లా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ మంగలంలోని చింతగూడ గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాది హామీ పని ప్రదేశాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి, ఈ జి ఎస్, ఎ పి ఓ తో కలిసి కలెక్టర్ హరిత పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ గ్రామములో ఎంత మంది ఉపాది , హామీ కూలీలు వున్నారు. వారిలో ఎంత మంది కూలీలు ఉపాది పనికి హాజరౌతున్నారు, మిగత వారు రాక పోవడానికి గల కారణాలను ఈ జి ఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలికి పని కల్పించాలన్నారు. పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడా, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తప్పని సరిగా అందుబాటులో వుండాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాది హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత వారం నుండి రోజు రోజు ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయని వేడి గాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. అనంతరం ఉపాది కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో అధికారులు, ఈ జి ఎస్ సిబ్బంది ఉపాది హామి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ప్రతిభ చూపిన చిలుకూరు విద్యార్థి

**- విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**



చిలుకూరు ఏప్రిల్ 21 :( విజన్ ఆంధ్ర ) : జేఈఈ మెయిన్స్ సెషన్– 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ కళాశాలలో చదివిన ముక్క చరణ్ సాయి 99.56శాతం పర్సంటైజ్ సాధించి జాతీయస్థాయిలో 1583 ర్యాంకు సాధించాడు. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన ముక్క లక్ష్మీనారాయణ కుమారుడు చరణ్ సాయి ప్రాథమిక విద్య నుండి మెరుగైన ఫలితాలు సాధిస్తూ వస్తున్నాడు. సామాన్య కుటుంబం లో పుట్టి జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థినిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో స్థానిక ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి, రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి లు అభినందించారు.

## మహిళా శక్తి పెట్రోల్ బంక్‌ను సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ :21) : ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ( డి ఆర్ డి ఓ ) ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి స్థానిక మహిళా శక్తి పెట్రోల్ బంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పెట్రోల్ బంక్‌లో అందిస్తున్న సేవలను, నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఉన్న టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా, పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలు తదితర పుస్తకాలను పరిశీలించి, అన్ని వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. పెట్రోల్ బంక్ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, పూర్తి స్థాయి రీకన్సిలియేషన్ (రికాన్సిలియేషన్ ) త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా పరిశుభ్రత, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ చాలా కీలకమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి సంస్థపై ఉందని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలపై తల్లిదండ్రులకు అవగాహన అవసరం

**- తీదేడు సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పిలుపు**



చింతపల్లి, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి : చిన్నారుల ఆరోగ్యం, సరైన ఎదుగుదల కోసం తల్లిదండ్రులు పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి సూచించారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషకాహార లోపాల వల్ల చిన్నారులు రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదలలో ఆలస్యం వంటి సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు సమతుల ఆహారం అందించడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఐరన్, కాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంపొందించి సమాజంలో ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, టీచర్లు మర్రు వెంకటమ్మ, జూలురి స్వప్న, రావు లక్ష్మి, జెల్ల కవితతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యం.. జన సేవయే మార్గం

**- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**



పెన్ పహాడ్, ఏప్రిల్ 21 ( విజన్ ఆంధ్ర) : గ్రామ స్వరాజ్యం అంటే ఓట్ల వేట కాదు, జనాల గుండెల్లో గూడు కట్టుకోవడమని చెట్ల ముకుందాపురం సర్పంచ్ పొనుగోటి నరేందర్ మరోసారి నిరూపించారు. అసాధ్యమనుకున్న 'మద్యపాన నిషేధాన్ని' విజయవంతంగా అమలు చేసి గ్రామంలో శాంతిని నింపిన ఆయన, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తూ ఆరోగ్య ప్రదాతగా మారారు. కామినేని హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఆయన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం గ్రామంలో ఒక సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించగా, మొత్తం 85 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అందులో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 40 మందిని గుర్తించి, వారికి కామినేని ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా సర్పంచ్ నరేందర్ భరోసా కల్పించారు. మార్కెటింగ్ మేనేజర్ మురళీకృష్ణ నేతృత్వంలోని వైద్య బృందం సర్పంచ్ చొరవను కొనియాడారు. మద్యం మహమ్మారిని తరిమికొట్టి సంసారాల్లో సంతోషం నింపడమే కాకుండా, పేదలకు అందని ద్రాక్షలా మారిన ఖరీదైన వైద్యాన్ని ఇంటి ముంగిటకే తెచ్చిన నరేందర్ సేవా నిరతిపై గ్రామస్తులు నీరాజనాలు పడుతున్నారు. "మొన్న మందును మాయం చేసి.. నేడు మందులను ఉచితంగా అందిస్తున్న" సర్పంచ్ అంకితభావం చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. రాజకీయాలకు అతీతంగా ఆయన చేస్తున్న ఈ నిరంతర సేవా యజ్ఞంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.






# నాగిలి కొండ చేపల చెరువుల నిర్మాణంలో అనుమతులు లేవంటున్న అధికారులు...?

## విజన్ ఆంధ్ర వార్త కథనానికి ఉలిక్కిపడిన అధికారులు..

**- యధావిధిగా కొనసాగుతున్న పట్టించుకోని రెవెన్యూ పంచాయతీ మత్స్య శాఖ అధికారులు...?**

**- రంగం ప్రవేశం చేసిన ఓ అధికార పార్టీ నేత**

**- అనుమతులు లేవంటూ.. హడావుడి**

**- అందుబాటులోకి రాని మత్స్య శాఖ అధికారి..?**





చింతకాని ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగిలిగొండ ప్రొద్దుటూరు గ్రామపంచాయతీల మధ్య ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ బడా బాబు గత కొన్ని రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా సుమారు 12 ఎకరాల పట్టా భూమిలో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ చెరువుల నిర్మాణం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదంటూ పేర్కొంటూ అటువంటి చెరువు నిర్మాణాన్ని ఈరోజు వరకు అడ్డుకోకపోవడం పట్ల పలువురు మండల ప్రజలు స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై విజన్ ఆంధ్ర ప్రతినిధి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ ని మరియు స్థానిక తాహ సిల్దార్ అక్రమ చెరువు నిర్మాణం పై ప్రశ్నించగా అనుమతులు లేవని అంగీకరించారు. చేపల చెరువు నిర్మాణం పేరుతో మట్టిని అటు ఇటు తరలిస్తున్నట్లు స్థానిక రైతులు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శి కి జిపిఓ కు సైతం తెలిసినప్పటికీ సమాచారం లేదని వివరణప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులలో చలనం లేకపోవటం వెనుక రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నట్లు గుసగుసలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆంధ్ర ప్రాంతం అయితే ఏమి తెలంగాణ ప్రాంతం అయితే ఏమి నిబంధనలు పట్టించుకోకుండా వ్యాపారం చేస్తామంటూ పబ్లిక్ గా వ్యవహరిస్తున్నారని స్థానికులు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చేపల చెరువు నిర్మాణంలో ప్రభుత్వం నిబంధనలు ప్రకారం రెవెన్యూ ఇరిగేషన్ మత్స్య శాఖ ఆర్డిఓ జిల్లా కలెక్టర్ అనుమతులు తప్పనిసరి అని నిబంధనలు స్పష్టం చేస్తున్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా అడ్డగోలుగా చేపల చెరువు నిర్మాణం మండలంలో ప్రకంపనలు సృష్టిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత మత్స్య శాఖ రెవెన్యూ ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎటువంటి నిబంధనలు లేకుండా అడ్డగోలుగా చేపల చెరువు నిర్మాణం చేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు సామాజికవేత్తలు మండల ప్రజలు స్థానికులు రైతులు కోరుతున్నారు ఈ విషయంపై మత్స్యశాఖ జిల్లా అధికారిని వివరణ కోరేందుకు పలుమార్లు ప్రయత్నం చేయగా చరవాణిలో అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ప్రతినిధి సమాచారాన్ని చేరవేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విశేషం.

# ఆర్టీసీ సమ్మెకు సిపిఐ పూర్తి మద్దతు

**- ప్రభుత్వం స్పందించకుండా కార్మికులకు అండగా ఎంతటి పోరాడానికైనా సిద్ధం..**

**- ఆత్మకూరి చిరంజీవి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**



అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 21.2026. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జాక్ ఇచ్చిన సమ్మె నోటీసులో భాగంగా ప్రభుత్వం స్పందించని పరిస్థితుల్లో రేపటి నుండి సమ్మెకు వెళ్లడం జరుగుతుంది. దీనికి సీపీఐ కుమురం భీం అసిఫాబాద్ జిల్లా సమితిగా పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు లిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవిలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో,వారి పరిస్థితిని ప్రజలకు మరియు ప్రభుత్వానికి తెలియజేయడం అత్యవసరమైంది. ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రవాణా సదుపాయాలను కల్పిస్తున్న కీలక వర్గం. అయితే, వారి సేవలకు తగిన గుర్తింపు, భద్రత, సౌకర్యాలు అందడం లేదు. చాలా మంది ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా చెల్లించడం, పెండింగులు పేరుకుపోవడం, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి సమస్యలు ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని జీతాలను సవరించాల్సిన అవసరం ఉందని,కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలు పెరగడం వల్ల శాశ్వత ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని, డ్రైవర్లు, కండక్టర్లు రోజుకు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తోంది. సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు మరియు రోడ్డు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. అదే విధంగా పెన్షన్, వైద్య సేవలు, బీమా వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని,ఆర్టీసీపై భారీ అప్పులు ఉండటం, డీజిల్ ధరలు పెరగడం, ప్రభుత్వ సబ్సిడీలు తక్కువగా ఉండటం సంస్థను బలహీనపరుస్తున్నాయని అయితే, ఈ భారాన్ని ఉద్యోగులపై మోపడం అన్యాయం అని తెలిపారు. ప్రైవేట్ సంస్థలకు రూట్లు ఇవ్వడం, సేవలను ఔట్‌సోర్స్ చేయడం వంటి చర్యలు ఆర్టీసీ భవిష్యత్తుపై అనిశ్చితిని పెంచుతున్నాయి. ఇది ప్రజా రవాణా వ్యవస్థను బలహీనపరచే ప్రమాదం ఉంది. కరోనా వంటి సంక్షోభ కాలాల్లో కూడా సేవలు అందించిన ఆర్టీసీ కార్మికులకు తగిన గౌరవం, ప్రోత్సాహం ఇవ్వబడలేదని అన్నారు. జీతాల పెండింగులను వెంటనే చెల్లించడం ఉద్యోగ భద్రతను హామీ ఇవ్వడం కాంట్రాక్టు విధానాలను తగ్గించి శాశ్వత నియామకాలు చేపట్టడం డ్రైవర్లు, కండక్టర్ల పనిభారాన్ని తగ్గించడం పెన్షన్, వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, ప్రభుత్వం లో విలీనం, ఆర్టీసీకి తగిన ఆర్థిక మద్దతు ఇవ్వడం ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయడం వంటివి ప్రభుత్వం తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలు కేవలం ఉద్యోగుల సమస్యలు మాత్రమే కాదు, ప్రజా రవాణా భవిష్యత్తుకు సంబంధించినవి కూడా. అందువల్ల, అన్ని ప్రజాస్వామ్య శక్తులు, కార్మిక సంఘాలు, ప్రజలు ఈ సమస్యలపై స్పందించి, న్యాయం జరిగేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని కోరుతున్నామని, లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి దివాకర్ గౌడ్ ,సిపిఐ నాయకులు ధర్మయి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి నుండి కాకినాడ వెళ్ళే కాకినాడ టౌన్ ఎక్స్ప్రెస్ రైల్ ను జెండా ఊపి ప్రారంభించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 21: (విజన్ ఆంధ్ర) : లింగంపల్లి నుండి కాకినాడ వెళ్ళే ప్రజలకు ఈరోజు నుండి ఈ ట్రైన్ రెగ్యులర్ సేవలు అందించనుంది..చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హైదరాబాద్ లో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరిక ఈరోజు నెరవేరడం చాలా ఆనందకరం..బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు శేరిలింగంపల్లి ప్రాంతవాసుల చిరకాల కోరికగా ఉన్న లింగంపల్లి నుండి కాకినాడ వెళ్లే కాకినాడ టౌన్ ఎక్స్ప్రెస్ రైలు నెంబర్ 12775/12776 ఈరోజు నుండి ప్రారంభం కాబోతున్న రెగ్యులర్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతవాసుల చిరకాల కోరికగా ఉన్న లింగంపల్లి నుండి కాకినాడ వెళ్లే కాకినాడ టౌన్ ఎక్స్ప్రెస్ రైలు నెంబర్ 12775/12776 రెగ్యులర్ ట్రైన్ గా సేవలు అందించడం ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత ప్రజలకు మంచి వరమన్నారు, ఈ రైలు ఇంతకుముందు వారానికి మూడు రోజుల పాటు సోమవారం, బుధవారం, శుక్రవారం మాత్రమే లింగంపల్లి - కాకినాడ - లింగంపల్లి మధ్య నడిచేదని, ఈరోజు నుండి రెగ్యులర్ సర్వీస్ గా ప్రతి మంగళవారం, గురువారం, శనివారం, ఆదివారం సహా వారం మొత్తం లింగంపల్లి - కాకినాడ - లింగంపల్లి స్టేషన్ల మధ్య సేవలు అందిస్తుంది అన్నారు, ఈ ప్రాంతంలో స్థిరపడ్డ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత వాసులకు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుందని , గడిచిన సంవత్సర కాలంగా ఈ ఎక్స్ప్రెస్ రైలును రెగ్యులర్ సర్వీస్ గా మార్చాలని చేస్తున్న ప్రయత్నం సఫలం అయినందుకు ఈ ప్రాంత ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు, ఈ రైలు ప్రతిరోజు రాత్రి 7.00 గంటలకు ఉదయం 6: 03 నిమిషాలకు కాకినాడ చేరుతుందన్నారు, ఈ ఎక్స్ప్రెస్ రైలును రెగ్యులర్ రైలుగా మార్పించేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ కీలక పాత్ర పోషించారని, నిరంతరం ఎంపీ కార్యాలయంతో పాటు రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఈ ప్రాంత వాసుల కోరిక నెరవేరడానికి ముఖ్య పాత్ర పోషించారని వారిని అభినందిస్తున్నానన్నారు, ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఏ శ్రీధర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అశోక్ కుమార్ కృష్ణ యాదవ్, కిషోర్ కుమార్ రాజు శెట్టి, వసంత్ యాదవ్, రమేష్, గణేష్, మల్లేష్ గౌడ్, పద్మా కాంచన కృష్ణ ,జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలో స్కీంల కన్నా స్కాములే ఎక్కువ - ప్రభుత్వ విప్ వేముల వీరేశం




నకిరేకల్ ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర ): హైదరాబాద్ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బీఆర్ఎస్ జగిత్యాల సభపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జగిత్యాల సభలో కే. చంద్రశేఖర్ రావు ప్రసంగంలో ఉత్తమాటలే తప్ప విషయం లేదని, సబ్జెక్ట్ అంతకన్నా లేదని అన్నారు. కేసీఆర్ తనకు తాను ఏదో ఆపాదించుకుంటున్నారని, కానీ మా ముఖ్యమంత్రి కి అయన మీద ఎలాంటి ఉద్దేశం లేదని అన్నారు. అయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతిపక్ష నాయకునిగా చాలా కాలం కొనసాగాలని మా ముఖ్య మంత్రి కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ దొరల గడీలను బద్దలు కొట్టాలని కూడా కవిత్వం రాసారని . ఆయన చరిత్రే దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర అని, మీరు అయన పేరు తీసుకోవడంతో ఆయన ఆత్మ ఎక్కడున్నా గోషిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ ఎస్ పార్టీ నుండి అనేక మందిని అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని విమర్శించారు. ముఖ్యంగా ఈటెల రాజేందర్ , విజయశాంతి, నాగం జనార్ధన్ రెడ్డి , నాయిని నర్సింహారెడ్డి వంటి నాయకులను గౌరవించకపోగా తీవ్రంగా అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని బీఆర్ఎస్ పాలనలో తగిన విధంగా గౌరవించలేని దౌర్భాగ్య పాలన మీది అని, మాజీ మంత్రి టి. రాజయ్యను మంత్రి పదవి నుంచి అవమానకరంగా తొలగించిన నీచ సంస్కృతి నీది అని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో గొర్రెల స్కాం, చేప. పిల్లల స్కాం, లిక్కర్ స్కాం, దళిత బంధు వంటి పథకాల్లో అవినీతి జరిగింది. అందుకే మిమ్ముల్ని ప్రజలు పక్కన పెట్టారు,కేసీఆర్ ప్రభుత్వం అంటేనే స్కీమ్‌లు, స్కాంలు లాగా తయారు చేశారు.. మా ప్రభుత్వం ద్వారా పేదలకు అండగా నిలబడి....ఉచిత బస్సు ప్రయాణం కల్పించినం , ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం , సన్నబియ్యం వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సకల జనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తప్ప ఒక్కరి వల్ల కాదని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించారు గత ఎన్నికల నుండి వరుస ఓటముల ఎదుర్కొన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసం తగ్గిందని అన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, జూబ్లీహిల్స్, కంటోన్మెంట్, పార్లమెంట్ ఎన్నికల్లో వరుస ఓటమి పాలయ్యారు ఇంకా ఏ మొఖం పెట్టుకొని జనంలోకి వస్తున్నారని అన్నారు. మూసీ నది ప్రక్షాళన ద్వారా నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సాగు నీరు,తాగునీరు అందించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంటే దానిపై అనవసర విమర్శలు చేస్తున్నారని అన్నారు. దమీ పరిపాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలు అమలు కాలేదని అవి ఉత్త హామీలుగా మిగిలి పోయాయి అని విమర్శించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.